నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 24 మే 2025 సంపుటి : 23 సంచిక : 347 పేజీలు : 12 వెల : రూ.4.00

అందరికీ నాణ్యమైన విద్య

-అదే మా ప్రభుత్వ లక్ష్యం

-టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ "ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీలో టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయనవివరించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, దాన్ని తిరిగి గాడిలో పెట్టి అందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి అప్పుడూ... ఇప్పుడూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు. మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు 1991 - 1992 లోనే అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఓ వైపు సర్కార్ బడులను బలోపేతం చేస్తూనే... మరోవైపు ప్రైవేట్ విద్యా సంస్థల ఏర్పాటును ప్రోత్సహించిందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా సర్కార్ బడులను తీర్చి దిద్దేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు.తెలంగాణ యువత ప్రతిభే మనకు పెద్ద ఆస్తి అని, అందుకే ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు మన దగ్గర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఏటా 2.5 లక్షల మంది గ్రాడ్యుయేట్ పట్టా తీసుకుంటున్నారని, కానీ... వారిలో చాలా మందికి పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు ఉండటం లేదన్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ప్రైవేట్ విద్యా సంస్థలు కృషి చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దాలని, అందుకోసం "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ"తో భాగస్వామ్యం కావాలని వారిని కోరారు. ఉన్నత విద్యపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీవీ 9 యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి సదస్సులను గ్రామీణ ప్రాంతాల్లోనూ నిర్వహించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలాకృష్ణా రెడ్డి, పలు ప్రైవేట్ విద్యా సంస్థలు, టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

2

చీటింగ్ కేసులో ట్యాపింగ్ శ్రవణ్ రావు

కస్టడీ విచారణకు తీసుకున్న పోలీసులు

హైదరాబాద్ : చీటింగ్ కేసులో శ్రవణ్ రావును పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అఖం డ సంస్థను మోసం చేసిన వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. రూ.6.58 కోట్లపై ప్రశ్నించడంతో పాటు బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. చీటింగ్ కేసులో శ్రవణ్ రావును నాంపల్లి కోర్టు ఒక్కరోజు పాటు- కస్టడీకి అనుమతిం చిన విషయం తెలిసిందే. దీంతో చంచల్

2

ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

విజయవాడ: నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాల న్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోం

2

ధైర్యంగా పనిచేయండి

మీ వెంటే నేను ఉంటా : పరిటాల శ్రీరామ్

అనంతపురం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజవర్గం మినీ మహానాడులో పాల్గొ న్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు అర చెయ్యే ఆయుధం అవుతుందన్నారు.. సమయం మించి పోలేదు.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ధర్మవరం నాకు చాలా ఓపిక నేర్పించిందన్న ఆయన.. కానీ, నాలో ఉన్న ఒరిజనల్ అలానే ఉందన్నా రు.. పొద్దు మునగాలం టేనే సమయం పడుతుంది.. ఎందుకు మీరు డీలా పడిపోతున్నారు..? అని ప్రశ్నించారు.. మీరు తప్పి చేసినా, ఒప్పు చేసినా మీ వెంటే ఉంటాను.. నా వెంట నడిచిన వచ్చిన వారినెవర్ని మర్చిపోలేదు

ఎన్నికలప్పుడే రాజకీయాలు...
అందరినీ కలుపుకుని పోతా

- రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా
- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

సంగారెడ్డి : ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా -మిగతా 2లో

ఉగ్రవాదుల
ఉత్పత్తి కేంద్రం పాకిస్థాన్

- అక్కడి ప్రభుత్వం,ఆర్మీ పెంచి పోషిస్తున్నాయి
- నెదర్లాండ్స్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ: దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఘటన జరిగిన ప్రతిసారీ తమకేమీ తెలియదన్నట్లు నటిస్తున్నదని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మండిపడ్డారు. తమ నేలపై ఉగ్రవాదం లేదంటూ పాకిస్థాన్ చేస్తున్న ప్రకటనలను ఆయన ఖండించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో పాకిస్థాన్ ప్రభుత్వంతోపాటు ఆ దేశ సైన్యం కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యూరప్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంలో భాగంగా నెదర్లాండ్స్‌లో మంత్రి జైశంకర్ పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన జాబితాలోని ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారన్నారు. వారంతా పెద్దపెద్ద నగరాల్లో నివసిస్తున్నారని చెప్పుకొచ్చారు. అక్కడి నుంచే వారు ఈ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వారి చిరునామాలే కాదు.. ఎవరెవరితో వారు సంబంధాలు నెరుపుతున్నారో కూడా పాక్ ప్రభుత్వానికి తెలుసని వెల్లడించారు. అంతేకాదు వారంతా పట్టపగలు పాకిస్థాన్‌లో బహిరంగంగా తిరుగుతున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ వైఖరిని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయంలో భారత్ ఒక ఖచ్చితమైన ముగింపును మాత్రం కోరుకుంటుందన్నారు. తమకు పాకిస్థాన్‌పై ఆగ్రహం లేదని.. కానీ ఉగ్రవాదంపై ఉందని కేంద్ర మంత్రి స్పష్టం -మిగతా 2లో

మరోమారు నోరు పారేసుకున్న
పాక్ సైన్యం

- ఉగ్రవాదుల తరహాలో భారత్‌కు హెచ్చరికలు
- సింధూ నీటిని ఆపేస్తే..మీ ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు
- పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు



ఇస్లామాబాద్ : భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి సైనికాధికారులు ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీరు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీ ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు -మిగతా 2లో

ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండి

- రాహుల్ గాంధీ ఆలోచనలు, కాంగ్రెస్ పార్టీ విధి విధానాలపై అవగాహన కల్పించండి
- యువజన కాంగ్రెస్ నాయకులకు మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం

హైదరాబాద్ : దేశంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) సాగిస్తున్న నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు రాహుల్ గాంధీ ఆలోచనలు, కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర బాల వికాస కేంద్రంలో నిర్వహిస్తున్న "వైట్ టీ షర్ట్" శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మంగా చేపట్టిన "వైట్ టీ షర్ట్" ఉద్యమం చాలా గొప్పదన్నారు. కరుణ, ఐక్యత,అహింస, సమానత్వం, అందరికీ పురోగతి లాంటి అయిదు మార్గదర్శకాలకు "వైట్ టీ షర్ట్" చిహ్నంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువజన యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అన్నారు.దేశ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తిగా యువజన కాంగ్రెస్ అవతరించిందన్నారు. ఆ స్ఫూర్తితో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు, రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్ రావు, నాయకులు నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోటాలోనే
ఎందుకీ ఆత్మహత్యలు

- ప్రభుత్వం వీటిని ఎందుకు పట్టించుకోవడం లేదు
- వరుస ఆత్మహత్యలపై నిలదీసిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇలాంటివి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ- ఖరగ్‌పుర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ- ఖరగ్‌పూర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి -మిగతా 2లో

మొదటి పేజీ తరువాయి...

మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

ఉగ్రవాదుల

ఉత్పత్తి కేంద్రం పాకిస్థాన్

చేశారు. పాకిస్థాన్‌లో లెక్కలేనన్ని ఉగ్రవాద స్థావరాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాంటి పాకిస్థాన్.. తమ దేశానికి ఉగ్రవాదంతో ఎటువంటి సంబంధం లేదంటూ చెప్పడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఇరు దేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం ఇదే రీతిగా కొనసాగితే.. ఆ తర్వాత భారత్ నుంచి ఎదురయ్యే పరిణామాలను ఆ దేశం తప్పక ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి జై శంకర్ హెచ్చరించారు. అలాగే భారత్‌కు ఉగ్రవాదం, జమ్మూకాశ్మీర్ అంశాలు వేర్వేరని స్పష్టం చేశారు. ఉగ్రవాదం అనేది స్వతంత్రమైనది. అదే విధంగా పూర్తిగా ఆమోదయోగ్యం కాని అంతర్జాతీయ నేరమన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించకూడదని ఆయన పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు భారత్, పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వానికి నెరపడానికి అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకు వచ్చినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని భారత్ తోసిపుచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాశ్మీర్ అంశంలో మూడో ప్రమేయాన్ని తాము అంగీకరించబోమని కూడా మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు.పాకిస్థాన్‌తో ఉగ్రవాదం, పివోకెలపైనే తమ చర్చలు ఉంటాయని అన్నారు.

కవిత లేఖ

ఓటిటి ఫ్యామిలీ డ్రామా

లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు- కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

ధైర్యంగా పనిచేయండి

అంటూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.. ఎవర్ని చూసో భయపడాల్సిన పని లేదు.. గ్రామాల్లో ధైర్యంగా పనిచేయండి అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. టీడీపీ సీనియర్ నేత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్.. కాగా, గత ఎన్నికల్లో ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలని బావించారు పరిటాల శ్రీరామ్.. ఆ నియోజకవర్గంపై కేంద్రీకరించి పనిచేశారు.. అయితే, కూటమి పొత్తుల్లో భాగంగా.. ఈ స్థానాన్ని బీజేపీకి కేటాయించారు చంద్రబాబు నాయుడు.. దీంతో, ఆ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ- చేసిన సత్యకుమార్ యాదవ్.. విజయం సాధించారు.. ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు.. అయితే, ధర్మవరం నియోజకవర్గం మహానాడులో ఇప్పుడు పరిటాల శ్రీరామ్ చేసిన వ్యాఖ్యలు చర్చగా మారాయి..

ఆస్తుల పంపకంపై

నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ప్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు- వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజి మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు. కాకినాడ నుంచి పిలిప్పిన్ కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాల మీద చర్చించాం. ఆస్తుల బదిలీ జరగాల్సిన అవసరం ఉంది. రైతాంగానికి మేలు జరిగేలా ఆహార భద్రతలో లోపాలు లేకుండా చెయ్యాలని ఉద్దేశ్యం. జూన్ 12 నుంచి పాఠశాలల్లో సన్న బియ్యం అందించనున్నాం. ఎక్స్ పోర్ట్ మీద కూడా చర్చించాం... వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేది మా ఉద్దేశ్యం అని మంత్రి వ్యాఖ్యానించారు.

ఎన్నికలప్పుడే రాజకీయాలు...

అందరినీ కలుపుకుని పోతా

మొదటి పేజీ తరువాయి.. కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సీఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కోటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఱఊర, ఇఉర, కఃఃు, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం

మొదటి పేజీ తరువాయి..వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూఢిల్లీ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి మాట్లాడుతూ భారత్‌పై ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్ ప్రసంగిస్తూ..'భారత్ మాకు వచ్చే నీటిని అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను అఫ్ఘాన్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని అన్నారు. లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయాద్ సింధూ నది గురించి మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అన్నారు. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని అతడు అన్నాడని గుర్తు చేశారు. పాక్ అధికారులు అక్కడి ఉగ్రవాదుల స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లు ఉందని పేర్కొన్నారు. 1960లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూఢిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. దీంతో పాక్ నేతలు భారత్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టో , పాక్ రక్షణ మంత్రి సైతం ఇటీవల ఈ విషయంలో భారత్‌పై నోరు పారేసుకున్నారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది సైతం ఇవే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్.. ఈ ఘటన వెనుక ఉందనేందుకు కీలక సాక్ష్యాధారాలను భారత్ సంపాదించింది.

దీంతో ఆ మరునాడే సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అంతేకాదు.. నీరు, రక్తం ఒకేసారి ప్రవహించవంటూ భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయంపై లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయాద్ తన అక్కసును వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో అతను సైతం ఇవే వ్యాఖ్యలు చేశారు. కాగా, 2008లో ముంబై ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా హాఫీజ్ వ్యవహరించడమే కాకుండా.. భారత్, అమెరికాలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడంలో సిద్ధహస్తుడన్న సంగతి అందరికీ తెలిసిందే.

చీటింగ్ కేసులో

ట్యాపింగ్ శ్రవణ్ రావు

మొదటి పేజీ తరువాయి.. గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న శ్రవణ్ రావును శుక్రవారం సీసీఎస్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రవణ్ రావుపై చీటింగ్ కేసు నమోదు అయ్యింది. అఖండ సంస్థకు కోట్లలో నష్టం కలిగించడంతో పాటు మోసానికి పాల్పడ్డారంటూ బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎకోర్ ఇండస్ట్రీ నుంచి ముడి ఇనుమును కొనుగోలు చేస్తే టన్నుకు భారీగా లాభం ఉంటుందంటూ అఖండ ఎంటర్ ప్రైసెస్ సంస్థ నుంచి రూ. రూ.6.58 కోట్లు- తీసుకుని మోసాని కి పాల్పడ్డాడు శ్రవణ్ రావు. అయితే డబ్బులు తీసుకున్నాక కట్టకుండా అమెరికాకు పారిపోయాడం టూ అఖండ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో శ్రవణ్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేసి ఈనెల 13న అరెస్ట్ చేశారు. ఆపై జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో శ్రవణ్ రావుకు సంబంధించిన బ్యాంక్ లావాదేవీలు, ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక పరమైన లావాదేవీలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇదే కేసులో శ్రవణ్ రావుతో పాటు ఆయన భార్య స్వాతి రావును కూడా చేర్చారు. ఈ కేసులో శ్రవణ్ రావు భార్య ఏ4 నిందితురాలిగా ఉన్నారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు నిందితుడిని ఐదురోజుల పాటు- కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. వాదనలు విన్న న్యాయస్థానం నిందితుడిని ఒక్క రోజు పాటు- కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో నేడుపోలీసులు కస్టడీకి తీసుకు న్నారు. ఈరోజు సాయంత్రం 5:30 గంటల వరకు శ్రవణ్ రావును విచారణ జరుపనున్నా రు. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన తర్వాత జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.

కోటాలోనే

ఎందుకీ ఆత్మహత్యలు

మొదటి పేజీ తరువాయి.... మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పూర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. కోటాలో నీట్ కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది.

దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు- చేశామని చెప్పారు.

కేంద్రమంత్రులతో

సిఎం చంద్రబాబు వరుస భేటీలు

న్యూఢిల్లీ : హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు.ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశర చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు



సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన విధంగా భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు.

గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం- బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు. సిఎం వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, చందరశేఖర్, ఎంపి లావు కృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

విశాఖపట్టణం : ఉక్కునగరం విశాఖ స్టీల్ ప్లాంట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్ఎంఎస్-2 లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన స్టీల్ ప్లాంట్ అగ్నిమాపక సిబ్బందిమంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆస్తి నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం తెల్లవారు జామున ఈ ప్రమాదం జరిగింది. అయితే ప్రమాద సమయంలో కార్మికులు విధుల్లో లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. అగ్నిప్రమాదం తెల్లవారుజామున జరగడంతో కార్మికులు విధులకు హాజరు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై స్టీల్ ప్లాంట్ అధికారులు ఇంతవరకూ స్పందించలేదు. ఆస్తి నష్టం ఏ మేర జరిగిందనే విషయాలు తెలియరాలేదు. దీనిపై అధికారులు అంచనా వేస్తున్నారు. స్టీల్ ఎ÷-లాంట్ ఎస్ఎంఎస్-2లో ద్రవపు ఉక్కు ప్రమాదాలు జరుగుతుంటాయని కార్మికులు చెబుతు న్నారు. అయితే ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఒకవైపు కార్మికులు చేస్తున్న దీక్ష.. మరోవైపు ఈ ప్రమాదం జరగడం.. సమ యానికి కార్మికులు విధులకు వెళ్లకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిం దని అంటున్నారు. కాగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు సమ్మె చేపట్టా రు. మంగళవారం నుంచి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు సంఘీభావంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సైతం ఒకరోజు సమ్మె చేపట్టారు. ఉద్యోగులకు నోటీసులు.. కార్మికుల తొలగింపునకు నిరసనగా విధులు బహిష్కరించాలని నిర్ణయించారు.

ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై

ఉచితంగా సోలార్ ఏర్పాటు

-బీసీలకు పదివేలు సబ్సిడీ అందించాలని వినతి

న్యూఢిల్లీ : ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన లో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ-అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు-వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు-క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు- చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సిడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024-29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టు-కుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటు-లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ- నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు-, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి ముమ్మందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

సంపాదకీయం

చిన్న గల్లీలు...పెద్ద ప్రమాదాలు !

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది.ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది.ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించు కోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది.ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి.విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహించాలి. నిరంతరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహనను పెంచాలి.

అలంకార ప్రాయంగా మిగిలి పోతున్న కామన్వెల్త్

మే 24... కామన్వెల్త్ దినోత్సవం

కామన్వెల్త్ అనేది.. ఆయా దేశాలు ఎలాంటి లాంఛనప్రాయమైన కట్టుబాట్లు లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్... ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ యొక్క అవసరం ఏర్పడింది. కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటి అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాధనను 1898 లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా అమోదించారు. అలా 'ఎంపైర్ డే ' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884 లో, లార్డ్ రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని "కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్" గా అభివర్ణించాడు.ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య.. ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది.1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్ లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు . 70 వేల స్కూళ్ళు , స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే ' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్ళాలని భావించిన ' మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు.1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అద్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901 లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24 వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు . అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది.1931 లో, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో... ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించ బడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా, . 1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది.కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి.విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి.ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్ ప్రజలు ఉన్నారు. 2024లో, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ఇది 8.1 బిలియన్లకు చేరుకుందని పేర్కొంది, ప్రపంచ జనాభాలో మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే.ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతిపెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే.2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరవాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించు కున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యా రంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు.అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్ల కోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేక పోలేదు.

-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

రామ లక్ష్మణులే నేటి అన్నదమ్ములకు ఆదర్శం కావాలి !

(24 మే "జాతీయ సోదరుల దినం" సందర్భంగా)



తోబుట్టువు అయిన సోదరుడు మనకు దేవుడిచ్చిన ఆత్మీయ నేస్తం, జీవితకాల రక్షణ గొడుగు, ఓ సలహాదారు, బేషరతుగా అవసర సహాయం చేసే అప్తుడు, ఆటపట్టించే పేగు బంధం. సోదరుడు ఉన్నాడనే భావన మనకు కొండంత ఆత్మవిశ్వాసం. మనకు ఒక అన్న లేదా తమ్ముడు ఉన్నాడంటే చిన్ననాటి నుంచి ఆటపాటలు, జోకులు వేయడం, ఒకే వస్తువు కోసం ఇద్దరు తగువులాడడం, తరుచుగా చిన్న చిన్న గొడవలకు దిగడంతో పాటు వెంటనే తిరిగి కలిసిపోవడం, ఆపదలో తానే ముందుండి ఎదుర్కొనే ఆపన్నహస్తం కూడా సోదరుడే. హద్దులు లేని ప్రేమకు చిరునామాగా నిలుస్తున్న సోదరుడి ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికన్ డెవిడ్ రోడ్స్ ప్రారంభించిన "జాతీయ సోదరుల దినం" లేదా "నేషనల్ బ్రదర్స్ డే" పాటించుట 2005 నుంచి ఆనవాయితీగా మారింది.

భారత సంస్కృతిలో అపూర్వ సోహోదరులు:

భారతీయ సంస్కృతిలో భాగమైన రక్షా బంధన్ లేదా రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య ప్రేమకు గుర్తుగా నిలబడుతున్నది. సోదరికి జీవితకాల రక్షణ గొడుగుగా సోదరుడు నిలబడడం ఈ పర్వదిన ప్రత్యేకత. అపూర్వ సోదరులకు ఆదర్శంగా రామాలయంలోని రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు నిలుస్తున్నారు. భారతంలో పాండవులు కూడా ప్రేమ కలిగిన సోదరులకు నిదర్శనంగా నిలుస్తున్నారు. రామాయణంలోని రావణ, విభీషణులు సోదరులే అయినప్పటికీ వారి మధ్య సంబంధాలు తీవ్రమైన విభేదాలు మనకు ఒక గుణపాఠంగా నిలుస్తున్నాయి. అదే విధంగా సోదరులు ఎలా ఉండకూడదో తెలియజేయడానికి వాలీ, సుగ్రీవులు కూడా నిలుస్తున్నారు. భారత సంస్కృతిలో ఉమ్మడి కుటుంబాలు అపూర్వ సోదరుల కోవెలలుగా నిలిచేవి. కాలక్రమంలో ఉమ్మడి కుటుంబాలు కుచించుకుపోయి న్యూక్లియర్ ఫ్యామిలీలు మొలుస్తున్న వేళ, ఒక్కరే సంతానం ఉంటున్న ఇళ్లల్లో కనీసం ఇద్దరు సోదరులు ఉండడం ఓ అరుదైన సందర్భంగా చెప్పుకోవాలి. నేటి డిజిటల్ యుగంలో ఆస్తి కోసం అన్నదమ్ములు గొడవలకు దిగడమే కాకుండా హత్యల వరకు వెళ్లడం దురదృష్టకరం. జాతీయ సోదరుల దినం వేదికగా తమ తమ సోదరులతో కలిసి బాల్య తీపి గుర్తులను నెమరు వేసుకోవడం, అందరూ కలిసి రోజంతా ఉల్లాసంగా గడపడం, అన్నదమ్ముల అనుబంధాలను ఆస్వాదించుకోవడం, వయసును మరిచి చిన్నపిల్లలుగా మారి చిన్నపాటి ఆటలు ఆడడం లాంటివి నిర్వహించవచ్చు. కవలలు, అన్నలు, తమ్ముళ్లకు ఈ రోజు ఓ పర్వదినం కావాలి. తమ మధ్య విభేదాలను చెరిపేసుకొని ముందుకు సాగడానికి ఈ రోజు ఉపయోగపడాలి. అన్నదమ్ముల బంధం పరమ పవిత్రం కావాలి. సోదరుడు ఉన్నాడనే భావనే ఓ శక్తివంతమైన ఊతం కావాలి. సోదరుల మధ్య స్వల్ప విభేదాలు సమసిపోవాలి. అసలైన భావోద్వేగ ప్రేమలు పంచుకునే అన్నదమ్ములు సమాజానికి మార్గనిర్దేశకులుగా నిలవాలి.

- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

దైవిక పాత్రలకు జీవం పోసిన నటుడు

టి.ఎస్. విజయచందర్
మే 24...విజయచందర్ జయంతి

టి.ఎస్. విజయ చందర్ తెలుగు నాటక, సినిమా, టెలివిజన్ రంగాల్లో విశిష్టతను సంపాదించుకున్న గొప్ప కళాకారుడు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా ఆయన ప్రస్థానం ప్రతి దశలోను విలక్షణతను చాటింది. 1939 మే 24న ఆంధ్ర ప్రదేశ్‌లో జన్మించిన ఆయన, చిన్ననాటి నుంచే కళలకు ఆసక్తితో ఎదిగారు. కుటుంబ నేపథ్యం కూడా ఆయనకు స్ఫూర్తి దాయకమే. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఈయనకు తాత అవుతారు. విజయచందర్ తల్లి పుష్పావతి, ప్రకాశం పంతులు కూతురు. తండ్రి తెలిదేవర వెంకట్రావు హోమియోపతి వైద్యుడు. బ్యాడ్మింటన్ ఛాంపియన్ కూడా. అంతేగాక ప్రసిద్ధ గాయని టంగుటూరి సూర్యకుమారి కూడా ఆయనకు సమీప బంధువు.విజయచందర్ సినీ రంగంలోకి అడుగుపెట్టిన చిత్రం 'సుడి గుండాలు (1967), అదే సంవత్సరానికి ఉత్తమ తెలుగు ఫీచర్ ఫిల్మ్‌గా జాతీయ అవార్డు అందుకుంది. నటుడిగా మాత్రమే కాక, ఒక ఆలోచనాత్మక కళాకారుడిగా ఆయన చూపిన ప్రావీణ్యం తర్వాతి చిత్రాలలో స్పష్టంగా కనపడింది. 1978లో నిర్మించిన 'కరుణా మయుడు' చిత్రం ద్వారా ఆయనను తెలుగు ప్రేక్షకులు పూర్తిగా గుర్తించారు. యేసు క్రీస్తు పాత్రలో ఆయన హృద్య నటన, ఆత్మీయమైన భాష్యం ప్రేక్షకులను ఆధ్యాత్మికంగా ప్రభావితం చేసింది. ఈ చిత్రాన్ని ఆయన నిర్మాతగా నిర్మించారు. అది తెలుగుతోపాటు తమిళం, మలయాళంలో కూడా విడుదలై విజయవంత మైంది.ఆయన ప్రతిభను, పూర్వీకుల జీవితాల రూపకల్పన లో మనం గమనించ వచ్చు. 1982లో విడుదలైన 'ఆంధ్ర కేసరి' చిత్రంలో ఆయన టంగుటూరి ప్రకాశం పంతులు పాత్రను పోషించడం మామూలు విషయం కాదు. ఆ పాత్రకు ఆయన కలిగిన వ్యక్తిగత అనుబంధం, పరిశోధనాత్మకత, నటనలోని గంభీరత చిత్రాన్ని చారిత్రకంగా నిలిపాయి. ఈ చిత్రానికి రచయిత, దర్శకుడు, నిర్మాతగా కూడా ఆయన సేవలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రూపొందిన ఈ చిత్రం ప్రత్యేక జ్యూరీ పురస్కారం అందుకుంది.1986లో వచ్చిన 'శ్రీ షిర్డీ సాయిబాబా మహత్యం' చిత్రంలో ఆయన పోషించిన సాయిబాబా పాత్ర అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శించబడిన స్థాయికి చేరింది. ఆయన నటన భక్తిని రేకెత్తించేలా ఉండి, ప్రేక్షకులను ఆధ్యాత్మిక భావనల్లో తేలి యాడించింది. ఆయనకు "దైవిక పాత్రల పోషణలో నిపుణుడు" అనే పేరు ఈ చిత్రాల వల్లే వచ్చినదని చెప్పవచ్చు.టెలివిజన్ రంగంలోనూ ఆయన విశేష కృషి చేశారు. 1996 నుండి 1998 వరకు 'దయాసాగర్' అనే టీవీ సీరియల్‌లో యేసు క్రీస్తుగా ఆయన పోషించిన పాత్ర దేశ వ్యాప్తంగా ప్రసారమైంది. ఇది డీడీ నేషనల్‌లో ప్రదర్శితమై, వివిధ భారతీయ భాషలలో డబ్బింగ్ చేయబడింది. అది ఆయన ప్రభావాన్ని టెలివిజన్ దశలోనూ కొనసాగించిన ముద్రగా నిలిచింది.ఆయన కృషికి గుర్తింపుగా 'కరుణా మయుడు' చిత్రానికి ఉత్తమ తెలుగు చిత్రం నంది అవార్డు లభించగా, 'ఆంధ్ర కేసరి'కి ప్రత్యేక జ్యూరీ అవార్డు దక్కింది. అవార్డులు ఆయన నిష్ఠను, శ్రమను గుర్తించిన గుర్తింపులు మాత్రమే.నటుడిగా మాత్రమే కాకుండా, విజయచందర్ సమాజ సేవకుడి గానూ తనదైన ముద్ర వేశారు. 2007లో పాత సినీ కళా కారుల ప్రయోజనార్థం, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కోసం ఆయన భూమిని దానం చేశారు. ఇది ఆయన కళా సాన్నిధ్యాన్ని సమాజంతో మిళితం చేసిన ఉదాహరణ.విజయచందర్ జీవితం తెలుగు కళాజీవులకే కాకుండా, అన్ని రంగాల్లో ఉన్నతంగా ఆలోచించాలనుకునే వ్యక్తులకు స్ఫూర్తిదాయకం. ఆయన జీవన ప్రయాణం ఒక్క కళాకారుడిగా కాకుండా, సంస్కార ప్రదాతగా, చరిత్రకు వేదికగా నిలిచిన నటుడిగా నిలిచి పోతుంది. నటనకు అంకితమైన వ్యక్తిగా, పాత్రల లో జీవించిన కళాకారుడిగా విజయచందర్ తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

బంగ్లాదేశ్‌లో మరోమారు అనిశ్చితి

-సైన్యాధ్యక్షుడు వకారుజ్జమాన్‌తో విభేదాలు తీవ్రం

-రాజీనామాకు సిద్దపడ్డ తాత్కాలిక అధ్యక్షుడు మహ్మద్ యూనస్

ఢాకా : బంగ్లాదేశ్మరోమారు సంక్షోభం అంచుకు చేరింది. అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఇంకెంతో కాలం మనజాలదని పరిస్థి తులు రుజువు చేస్తున్నారు. దీనికితోడు సైన్యంతో పొసగక బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మమద్ యూనస్ తన పదవికి రాజీనామా చేస్తారనే చర్చ సాగుతోంది. దేశంలో తాజాగా రాజకీయ అస్థిర పరిస్థితులు నెలకున్నాయి. అలాంటి వేళ.. ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం రావడంతో విఫలమవ్వడం వల్లే ఆయన ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చని స్థానిక మీడియా తన కథనంలో వెల్లడించింది. ఈ అంశంపై నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు నిద్ ఇస్లాం స్పందించారు. గురువారం ఉదయం నుంచి మహ్మమద్ యూనస్ రాజీనామా చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో కలిసి మాట్లాడినట్లు చెప్పారు. రాజీనామా అంశంపై ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొనసాగేలేనని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. గత రెండు రోజులుగా యూనస్ ప్రభుత్వం పలు సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. వాటిలో ఏకీకృత మిలటరీ దళాలు అంశం ఒకటి అని వివరించారు. గతేడాది దేశంలో విద్యార్థుల తిరుగుబాటులో ఇవి కీలక భూమిక పోషించాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే దేశ భద్రత దృష్ట్యా కొనసాగాలని తాను కోరానని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు తాత్కాలిక ప్రభుత్వ అధినేత యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో మొదట్లో వీరిద్దరు మిత్రులుగానే ఉన్నారు. కానీ ఎన్నికల నిర్వహణ, సైనిక జోక్యం, యూనస్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాల కారణంగా ఇద్దరి మధ్య బాగా దూరం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాది ఆగస్టులో విద్యార్థు నిరసనల కారణంగా ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. అనంతరం జరిగిన చర్చల్లో రిజర్వేషన్లలో సంస్కరణలు చేపడతామని.. అలాగే త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామన్న హామీ ఇవ్వడం ద్వారా మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. దీంతో యూనస్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మద్దతు సైతం తెలిపారు. కానీ బాధ్యతలు చేపట్టిన తర్వాత యూనస్.. గతంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టడంతో వీరి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇస్లామిస్ట్ నాయకులతో పాటు, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటు దారులను జైలు నుంచి విడుదల చేయడంలో యూనస్ కీలకంగా వ్యవహరించారు. ఈ అంశం ఆర్మీ చీఫ్‌ను తీవ్ర కలవరపాటుకు గురి చేసిందని తెలుస్తోంది. దీంతో యూనస్‌తో ఆయన అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. గతేడాది బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనకు పిలుపు నిచ్చారు. ఈ ఆందోళనకు ప్రజలు సైతం మద్దతు తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభమైనాయి. ఆ క్రమంలో అధికార పార్టీ వర్గాలకు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి.

ఈ ఘర్షణల్లో దాదాపు వంద మంది పౌరులతోపాటు పలువురు పోలీసులు సైతం మరణించారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఆ కొద్ది రోజులకే మళ్లీ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా డిమాండ్ చేస్తూ.. ఆందోళనలు మొదలయ్యాయి. ఇవి ఉద్రిక్తంగా మారడంతో.. ప్రధాన మంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అనంతరం సైనిక రక్షణతో ఆమె భారత్‌కు చేరుకున్నారు. నాటి నుంచి ఆమె భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే.

వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

హైదరాబాద్ : ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ- చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.

బల్దియా అధికారుల లీలలు
- కార్పొరేటర్ సురేష్ జోషి

పోచమ్మ మైదాన్ : మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం, కార్పొ రేషన్ నిధుల దుర్వినియోగం. 13 డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి మాట్లాడుతూ 13వ డివిజన్లో చెత్త టాక్టర్ పనిచేయకపోవడంతో 13 రోజులు ట్రాక్టర్ పక్కకు పెట్టి, ప్రైవేట్ ట్రాక్టర్ తో పనులు చూపించిన ఇంజనీరింగ్ అధికారులు. 3000 రూపాయలతో మున్సిపాలిటీ ట్రాక్టర్ రిపేరు చేయాల్సింది పోయి, రోజుకి 2200 ఇచ్చి ప్రైవేట్ ట్రాక్టర్ తో పనులు చేయించారు. ప్రైవేటు ట్రాక్టర్ కూడా మోరాయించడంతో స్థానిక కార్పొరేటర్ జిడబ్ల్యంసి కార్యాలయం ముందు మున్సి పాలిటీ ట్రాక్టర్ రిపేరు చేయించారు. అధికారులు సకాలంలో స్పందించి ఉంటే,13 రోజులకు ప్రైవేట్ ట్రాక్టర్ కి వెచ్చించిన 28600 రూపాయలు ఆదా అయ్యేవి. సానిటేషన్ సమస్యపై అసహనం వ్యక్తం చేసిన 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి.ఇలాంటి నిర్లక్ష్యాలు ఇంకా జరుగుతున్నాయా ఈ నిర్లక్ష్యానికి శానిటేషన్ ట్రాక్టర్ల సూపర్వైజర్ లు ఇంజనీర్ అధికారులే కారణమా? లేక కార్పొరేషన్ ఆరోగ్య అధికారీ నా?. అసహనం వ్యక్తం చేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యుల పెద్ది సుదర్శన్ రెడ్డి

ఖానాపురం : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బండారి ఐలమ్మ – మల్లన్న యాదవ్ కుమారుడు సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న శివ యాదవ్ – హేమలత వివాహం పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా అట్టి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ఛైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ ఛైర్మన్, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు, కస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముద్దసాని సత్యనారాయణ రెడ్డి మరణం పేద మధ్యతరగతి రైతాంగానికి తీరని లోటు

చెన్నారావుపేట: చెన్నారావుపేట మండలం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్గా పదవి చేపట్టిన నాటినుండి పేద మధ్యతరగతి రైతందానికి ఎన్నో సేవలు చేసి చెన్నారావుపేట పిఏసిఎస్ లో గతంలో జరిగిన లోటుపాట్లను సరిచేసి పిఏసిఎస్ ను చక్కదిద్దడంలో ఎంతో కృషి చేసినారు సత్యనారాయణ రెడ్డి నిరాడంబరత్వం మంచి మనసును పలువురు రైతులు గుర్తుచేసుకొని కన్నీటి నివాళులు అర్పించారు అలాంటి మృదు స్వభావము కలిగిన మంచి మనసున్న సత్యనారాయణ రెడ్డి చెన్నారావుపేట పిఏసిఎస్ చైర్మన్గా పదవి బాధ్యతలో ఉంటూనే అకస్మాత్తుగా గుండెపోటుతో ఈరోజు చనిపోవడం పిఏసిఎస్ సభ్యులందరూ శ్రద్ధాంజలి ఘటించి వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగినది వారి మంచి మనసును మంచి స్వభావాన్ని గుర్తు చేసుకుంటూ పలువురు కన్నీరు మున్నీరు అయినారు వారికి వారి కుటుంబ సభ్యులకు రైతాంగం ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేయడం జరిగినది అదే రకంగా జన నిర్ణయం పత్రిక నర్సంపేట డివిజన్ ఆర్ సి కన్నం వెంకన్న వారికి కన్నీటి నివాళులు అర్పించారు

రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా
-జూబ్లీహిల్స్‌లో కూల్చేసి స్వాధీనం చేసుకున్న హైడ్రా

హైదరాబాద్ : జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని తిరస్కరించింది.దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జాదారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెకిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.. గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని.. రోడ్డు, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. దీంతో శుక్రవారం బుల్డోజర్లతో విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఆ ప్రదేశంలో జీహెచ్ఎంసీ చక్కటి పార్క్‌ను ఏర్పాటు- చేయనున్నట్టు- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రభుత్వభూమిని కాపాడారని కొనియాడారు. ఈ కూల్చివేతల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

పదవీవిరమణ రోజూ 11 తీర్పులు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎఎస్ ఓకా చరిత్ర సృష్టించారు. తన పదవీ విరమరోజు సాంప్రదాయాల్ని పక్కనపెట్టి పనే పరమావధి అని చేసి చూపించారు. ఎంతో ప్రేమ ఉన్న తన తల్లిని కోల్పోయి ఒక్క రోజు కూడా గడవగముందే కోర్టుకు హాజరయ్యారు. అంతేకాదు, ఏకంగా చివరి రోజున 11 తీర్పులు ఇచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా శుక్రవారం పదవీ విరమణ చేయబోతున్నారని బార్ అండ్ బెంచ్ ప్రకటించింది. దీనికి ముందు రోజు ముందు ఓకా తన తల్లి చనిపోవడంతో అంత్యక్రియలకు హాజరు కావడానికి ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఒక్క రోజులోనే ఢిల్లీకి తిరిగివచ్చి కోర్టుకు హాజరయ్యారు. పదవీ విరమణ రోజున పని చేయకూడదనే సంప్రదాయాన్ని పక్కనపెట్టి జస్టిస్ ఓకా తన సాధారణ బెంచ్‌లో భాగంగా 11 తీర్పులు వెలువరించారు. తర్వాత చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కలిసి ఉత్సవ బెంచ్‌కి వెళ్లారు. ఈ వారం ప్రారంభంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన ఓకాకు సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ అభినందన సభ ఏర్పాటు చేసింది. ఆ సభలో జస్టిస్ ఓకా మాట్లాడుతూ చివరి రోజున పని చేయకూడదనే సంప్రదాయంతో తాను ఏకీభవించనని సభా ముఖంగా ప్రకటించారు. పదవీ విరమణ చేసే న్యాయమూర్తి చివరి రోజున పని చేయకూడదనే సుప్రీంకోర్టులో అనుసరించే ఒక సంప్రదాయాన్ని నేను ఆమోదించను.

విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదు

-ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి
-కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

పాలకుర్తి : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అలాగే కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం అదే మండల (పాలకుర్తి) కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు.రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు.ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్ లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ 3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగారు.ఈ మేరకు రైతులు స్పందిస్తూ.. ఆగ్రోస్, శ్రీ సుధ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, మొత్తం రూ. 900, రూ. 1150కు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్ లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ 3 రకం విత్తనాలు ఎక్కడా కూడా లేవని రైతులు కలెక్టర్ కు వివరించారు. అందుకు గాను బీటీ 3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు.తదనంతరం స్థానిక మండలంలోని బమ్మెర గ్రామ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ క్రమంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, పక్కా సమాచారం సేకరించాలని, అర్హులను పారదర్శకంగా గుర్తించాలని, వారి వివరాలను ఆన్లైన్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

డివిజన్‌లో వీధి కుక్కలు పట్టివేత

పోచమ్మ మైదాన్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పోచమ్మ మైదాన్ నందు 21వ డివిజన్ లో విపరీతంగా పెరిగిపోయిన వీధి కుక్కలను మున్సిపల్ అధికారులు పలు కాలనీ విధులలో కుక్కల బెడదా తీవ్రతరంగా ఉందని డివిజన్ ప్రజల విజ్ఞప్తి మేరకు స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ ఫురా?న్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ నుండి ఎనిమల్ బ్రీత్ కంట్రోలర్ సిబ్బంది వారిని పిలిపించి కుక్కలను పట్టించారు స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ ఆ సంస్థ పట్టుకున్న కుక్కలను తిరుపతి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి యాంటీ రాబిస్ వ్యాక్సిన్‌లు, ఎనిమల్ బర్త్ ఇంజక్షన్లు వేసి వారం తర్వాత తిరిగి నగరంలో వదలనున్నట్లు ఫురా?న్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటర్ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్ మునిసిపల్ జవాన్లు వినయ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింగి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాం పెల్లి శ్రీ నివాసా చారి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

12 ఎస్సీ గురుకుల జూనియర్ కళాశాలల
మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

-స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడేల సిద్దు

దుగ్గొండి. : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల లను రాష్ట్రవ్యాప్తంగా 12 కళాశాలలను మూసివేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడేల సిద్దు వ్యతిరేకిస్తున్నాట్లు ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో కాదు కుల వివకథయెహెూ జూనియర్ కళాశాల మూసివేయడం హేయమైన చర్య అని అన్నారు.ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ జాప్యం వల్లనే గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరలేకపోతున్నారని అన్నారు.కళాశాలలో అడ్మిషన్లు విద్యా సంవత్సరం ప్రారంభంలో నే తక్షణ ప్రవేశాల విధానం అమలు చేయడం లేదని అన్నారు.దీని వలన ప్రైవేట్ కాలేజీలకు విద్యార్థులను దోచుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు.విద్యార్థులు లేరనే సాకు 12 గురుకులాల తీసివేయడం ఏంటి అని అన్నారు.బహిరంగ విచారణ కు సిద్దామా అలుగు వర్శిని అన్నారు. అడ్మిషన్లు జాప్యం చేయడం వలన గురుకుల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు విద్యార్థులు పొందలేకపోతున్నారని అన్నారు.గురుకులల్లో జూనియర్ కళాశాలను మూసి వేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా 12 జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో రాష్ట వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, వినయ్, రణధీర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి తప్పుడు మాటలు మానుకోవాలి

శాయంపేట: శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ కార్మిక శాఖ ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్ మాట్లాడుతూ 9 సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా పదవులు అనుభవించి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి కుటుంబ పాలన సాగించి కోట్లాది రూపాయలు వెనుక వేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేయడం సిగ్గు చేటు అని అన్నారు. కోకాపేట భూములు అమ్ముకున్నది మీరు కాదా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి యొక్క జీవితాలతో ఆటలాడుకున్నది మీరు కాదా 9 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ఉన్నది మీరు కాదా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రానికి ఒక దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని ఎన్నికలలో వాగ్దానం చేసి మాట తప్పి ఉప ముఖ్యమంత్రి పదవి దళితుడికి ఇచ్చి మూడు రోజులకే ఆ పదవిని తీసేసిన ఘనత మీది కాదా టీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ మహాసభ పెట్టి డబ్బులు ఇచ్చి జన సమీకరణ చేసుకొని ఇంతమంది జనం కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతతో వచ్చి నా రని అనడం చూస్తే జాలి వేస్తుందని అన్నారు. మీ కమిషన్ల కోసం లక్షల కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును మేడిగడ్డ బ్యారేజ్ ని కట్టి నాణ్యత లోపంతో ప్రాజెక్టు పిల్లర్లు కుంగితే కాంగ్రెస్ ప్రభుత్వం వారు బాంబులు పెట్టి పేల్చారేమో అని కేటీఆర్ అనడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల్లో ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, 500 కే గ్యాస్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు, ఊరూరా ఇందిరమ్మ ఇల్లు, ఇచ్చినా కానీ ఏమి పనులు చేస్తలేరు అని అనడం వారి యొక్క దిగజారుదుతనానికి నిదర్శనం అని అన్నారు. ఎదుటివారి దిక్కు వేలెత్తి చూపించే ముందు అదే వేలును మన దిక్కు తిప్పుకొని మనం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమి చేశామని గుర్తు చేసుకుంటే చాలని అన్నారు. ఇప్పటికైనా చౌకబారు మాటలు మానుకోవాలని మీరు ఏమి మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

బీజేపీకి అనూహ్యంగా పెరుగుతున్న మహిళల మద్దతు

పోచమ్మ మైదాన్ : అభివృద్ధి మాత్రమే మోడీ ప్రభుత్వం నినాదం. బీజేపీలో చేరిన మహిళలు. మహిళలకు బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ .వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం లోని బిజెపి సీనియర్ నాయకులు అల్లి అజయ్ ఆధ్వర్యంలో బిజెపి చేరికలు జరిగాయి.వారు అనంతరం మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మహిళలకు పట్టాంకట్టింది అని వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంది అని అందుకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది అని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. బీజేపీ నినాదం 'సబ్ కే సాత్..సబ్ కా వికాస్' అని,పార్టీలో కుల మతాలకు తావు లేదని స్పష్టం చేశారు. బిజెపి సిద్ధాంతాలు నచ్చి 19వ డివిజన్ సొసైటీ కాలనీలోని మహిళలు పార్టీ లో చేరారని, గత పది సంవత్సరాల నుండి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సమస్యలు పాలకులు గాలికి వదిలేశారని అన్నారు. నాటి ఎమ్మెల్యేలు, నేటి మంత్రి ఉన్నా ఏరోజు ప్రజాసమస్యలను, అభివృద్ధిని పట్టించుకోక పోవడం లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలు, ఎమ్మెల్యే పనితీరు నచ్చక, వరంగల్ జిల్లా బిజెపి మీద నమ్మకం పై ఈరోజు బిజెపిలో పార్టీలో చేరారని వారు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, కాశీబుగ్గ మండల ప్రధానకార్యదర్శి సోల్లేటి రాఘవాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుగ్రపు సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు ఆడెపు రవిరామ్ తేజ, బ్రహ్మాచారి మరియు బిజెపి మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

సోమన్న సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు
-పూజలు నిర్వహించిన తొర్రుర్ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల, తిరుపతి రెడ్డి

పాలకుర్తి: పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కోరిన కోర్కెలు తీర్చే స్వయంభు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు వేద పండితులు మత్తం గజం. నాగరాజ్ శర్మ మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు హనుమండ్ల. తిరుపతి రెడ్డిఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం హనుమాండ్ల. తిరుపతి రెడ్డికి పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ కి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణ మధ్య స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు అందజేశారు.నూతన వాహన కొనుగోలు చేసిన హనుమండ్ల. తిరుపతి రెడ్డి స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పండితులు నూతన వాహనానికి వాహన పూజలు నిర్వహించారు..

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్సీ బస్వారాజ్ సారయ్య

పోచమ్మ మైదాన్ : ప్రైవేట్ ఆసుపత్రి లో వైద్యం కోసం వెచ్చించిన మొత్తానికి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం కోరుతూ మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యకి దరఖాస్తులు సమర్పించగా అట్టి దరఖాస్తులను తగు ఆర్థిక సహాయానికి సిఫారసు చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యాలయం వారు అట్టి దరఖాస్తులను పరిశీలించి తగు మొత్తానికి ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు శుక్రవారం ఖిలా వరంగల్,మండి బజార్, దేశాయి పేట, కాశిబుగ్గ, కరీమాబాద్, ఉర్సుకు చెందిన 20 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 10,00,000/- ల విలువైన చెక్కులను బస్వారాజ్ సారయ్య వారి నివాసంలో అందించారు. ఈ కార్యక్రమం లో 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష -శ్రీమాన్, కార్పొరేటర్ 20వ డివిజన్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, మాజీ కార్పొరేటర్లు జన్ను అరుణ్, తత్తరీ లక్ష్మణ్, బిల్ల శ్రీకాంత్,దామెర సర్వేషం, జన్ను రవి, దూపం సంపత్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంటల రాజు, సీనియర్ కాంగ్రెస్ నేతలు శ్రీయుతులు తాహేర్, కరాటే ప్రభాకర్,భైరబోయిన చంద్రమౌళి, బోలుగొడ్డు శ్రీనివాస్, బండ్ల సురేందర్, జింజిరాల వేణు,మార్త ఆంజనేయులు, పెండ్యాల కొమురయ్య, ఇమ్రాన్, క్యాతం వేణు లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

8లక్షల లంచం డిమాండ్
-టౌన్‌ప్లానర్ విఠల్ రావు పట్టివేత

హైదరాబాద్ : జీహెచ్ఎంసీ కార్యాల యంలో ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు. బిల్లింగ్ అనుమతికి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టాల్ రావు పట్టుబడ్డారు. విటల్ రావును ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. విటల్ రావుకు సంబంధించిన మూడు చోట్ల దాడులు కొనసాగుతున్నాయి. రెండు బిల్డింగ్లకు ఎన్వోసీ ఇవ్వడానికి ఎనిమిది లక్షల డిమాండ్ చేసినట్లు- అధికారులు గుర్తించారు.. నాలుగు లక్షలు తీసుకొని మరో నాలుగు లక్షలు డిమాండ్ చేయడంతో వెంకట్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. కాగా.. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తీసుకునే వారిపై ఏసీబీ కఠిన చర్యలు తీసుకుంటుంది. బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే వారిపై నిఘా పెట్టి ఆధారాలతో సహా వారిని అరెస్ట్ చేస్తుంది.

మళ్లీ జడలు విప్పుతున్న కరోనా మహమ్మారి

-ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు

-అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



విజయవాడ/హైదరాబాద్,మే 23 : యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు-ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

8లక్షల లంచం డిమాండ్

-టౌన్‌ప్లానర్ విఠల్ రావు పట్టివేత

హైదరాబాద్,మే 23 : జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు. బిల్లింగ్ అనుమతికి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టాల్ రావు పట్టుబడ్డారు. విటల్ రావును ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. విటల్ రావుకు సంబంధించిన మూడు చోట్ల దాడులు కొనసాగు తున్నాయి. రెండు బిల్డింగ్లకు ఎన్వోసీ ఇవ్వడానికి ఎనిమిది లక్షల డిమాండ్ చేసినట్లు- అధికారులు గుర్తించారు.. నాలుగు లక్షలు తీసుకొని మరో నాలుగు లక్షలు డిమాండ్ చేయడంతో వెంకట్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. కాగా.. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తీసుకునే వారిపై ఏసీబీ కఠిన చర్యలు తీసుకుంటుంది. బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే వారిపై నిఘా పెట్టి ఆధారాలతో సహా వారిని అరెస్ట్ చేస్తుంది. ఎవరైనా అధికారులు లంచం తీసుకునేటప్పుడు దొరికితే అంతే సంగతులు. వారికి సంబంధించిన డేటా మొత్తం తీసి వారి ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. లంచాలు తీసుకున్న అధికారి ఆదాయం ఎం? ఆదాయానికి మించి ఎన్ని ఆస్తులు ఉన్నాయని తెలుసుకొని కేసు నమోదు చేస్తున్నారు. తాజాగా అసిస్టెంట్ టౌన్ ఎ÷-లానర్ విట్టాల్ రావు ఆస్తులు ఎక్కడ ఉంటే అక్కడ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. త్వరలో పూర్తి వివరాలు తెలియనున్నాయి.

పదవీవిరమణ రోజూ 11 తీర్పులు

-చరిత్ర సృష్టించిన జస్టిస్ ఓకా

న్యూఢిల్లీ,మే 23 : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎఎస్ ఓకా చరిత్ర సృష్టించారు. తన పదవీ విరమరోజు సాంప్రదాయాల్ని పక్కనపెట్టి పనే పరమావధి అని చేసి చూపించారు. ఎంతో ప్రేమ ఉన్న తన తల్లిని కోల్పోయి ఒక్క రోజు కూడా గడవగముందే కోర్టుకు హాజరయ్యారు. అంతేకాదు, ఏకంగా చివరి రోజున 11 తీర్పులు ఇచ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా శుక్రవారం పదవీ విరమణ చేయబోతున్నారని బార్ అండ్ బెంచ్ ప్రకటించింది. దీనికి ముందు రోజు ముందు ఓకా తన తల్లి చనిపోవడంతో అంత్యక్రియలకు హాజరు కావడానికి ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఒక్క రోజులోనే ఢిల్లీకి తిరిగివచ్చి కోర్టుకు హాజరయ్యారు. పదవీ విరమణ రోజున పని చేయకూడదనే సంప్రదాయాన్ని పక్కనపెట్టి జస్టిస్ ఓకా తన సాధారణ బెంచ్‌లో భాగంగా 11 తీర్పులు వెలువరించారు. తర్వాత చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కలిసి ఉత్సవ బెంచ్‌కి వెళ్లారు. ఈ వారం ప్రారంభంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన ఓకాకు సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ అభినందన సభ ఏర్పాటు చేసింది. ఆ సభలో జస్టిస్ ఓకా మాట్లాడుతూ చివరి రోజున పని చేయకూడదనే సంప్రదాయంతో తాను ఏకీభవించనని సభా ముఖంగా ప్రకటించారు. పదవీ విరమణ చేసే న్యాయమూర్తి చివరి రోజున పని చేయకూడదనే సుప్రీంకోర్టులో అనుసరించే ఒక సంప్రదాయాన్ని నేను ఆమోదించను. ఆ సంప్రదాయాన్ని వదిలించు కోవడానికి మనకు కొంత సమయం పడుతుంది, కానీ కనీసం చివరి రోజున నేను రెగ్యులర్ బెంచ్‌లో కూర్చుని కొన్ని తీర్పులు ప్రకటించడంలో నాకు సంతృప్తి ఉందని ఆయన చెప్పారు.

తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

-పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం

-కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా

-తప్పు చేయకుంటే విచారణ కురావాలి

-బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,మే 23 : కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పు చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరాగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు- వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు- నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

-పౌరసరఫరాల భవనం తెలంగాణకు అప్పగింత

-వివాదాలు లేకుండా చర్చించుకోవాలని నిర్ణయం

విజయవాడ,మే 23 : నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాలన్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోర్ట్ చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ప్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు- వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజి మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు. కాకినాడ నుంచి ఫిలిప్పిన్ కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాల మీద చర్చించాం. ఆస్తుల బదిలీ జరగాల్సిన అవసరం ఉంది. రైతాంగానికి మేలు జరిగేలా ఆహార భద్రతలో లోపాలు లేకుండా చెయ్యాలని ఉద్దేశ్యం. జూన్ 12 నుంచి పాఠశాలల్లో సన్న బియ్యం అందించనున్నాం. ఎక్స్ పోర్ట్ మీద కూడా చర్చించాం... వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేది మా ఉద్దేశ్యం అని మంత్రి వ్యాఖ్యానించారు.

ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

-ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం

-ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు

-ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

న్యూఢిల్లీ,మే 23 : ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్నిప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రధాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు.వాటిని మన రక్షణ దళాలలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండాపాక్ కోలుకోలేని విధంగాజవాబిచ్చామనిఅమిత్‌షా అన్నారు.

మిస్ వరల్డ్ పోటీల్లో

హెడ్ టు హెడ్ ఛాలెంజ్

-సామాజిక సమస్యలపై స్పందించిన అందాల భామలు

హైదరాబాద్,మే23 : 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు. ఇక, ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

-రేవంత్ బండారం బట్టబయలైందన్న కెటిఆర్

హైదరాబాద్,మే 23 :నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు-న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ-టె-న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ-చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

లిక్కర్ కేసులో జగన్‌కు జైలు తప్పదు

-బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు



కడప,మే 23 : ఆంధ్రప్రదేశ్‌లో కాకరేపుతోన్న లిక్కర్ స్కాం కేసులో ప్రభుత్వ విప్, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. లిక్కర్ స్కాం కేసులో మాజీ సీఎం వైఎస్ జగన్ జైలుకెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు.. రాష్ట్ర పరిస్థితి, లిక్కర్ స్కాంకు సంబంధించి మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్న ఆయన.. వైఎస్ జగన్ గత ఐదేళ్లలో చేసిన అప్పులు ప్రస్తుత రాష్ట్ర పరిస్థితికి అద్దం పడుతోందన్నారు.. అయినా, బీజేపీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టిందని వెల్లడించారు.ఈ కేసులో జగన్ తప్పించుకోలేరని, వైఎస్ జగన్ జైలుకెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి తప్పదని జోస్యం చెప్పారు.. లిక్కర్ కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జైలు కెళ్లడం ఖాయం.. జైలుకెళ్లడం తప్పదని తెలిసే జగన్ నిత్యం మీడియా ద్వారా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు అంటూ సెటైర్లు వేశారు.లిక్కర్ స్కాం కేసుపై తాజాగా స్పందించిన వైఎస్ జగన్.. లిక్కర్ స్కాం అంటూ బేతాళ కథలు చెబుతూ.. అక్రమ కేసులు, అరెస్టులతో ప్రతీకార రాజకీయాలకు దిగారని మండిపడ్డిన విషయం విదితమే.. విద్యుత్ దగ్గరి నుంచి ఇసుక దాకా ప్రతీ దాంట్లోనూ స్కాం జరుగుతోందని, ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు .

బెంగుళూరులోనూ కరోనా కలకలం

-తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ



బెంగళూరు,మే 23 : కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ చిన్నారికి మే 22న ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్(ఆర్ఎటి) చేయగా పాజిటివ్ అని తేలిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి హర్ష్ గుప్తా వెల్లడించారు. 'రోగిని బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ హాస్పిటల్‌లో చేర్చాం. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. బెంగళూరు రూరల్ జిల్లాలోని హోస్‌కోటెకు చెందింది ఆ చిన్నారి అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కర్నాటకలో 16 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు మే 21న ధృవీకరించారు. కాగా ఇండియాలో మే 19 నాటికి మొత్తం 257 కోవిడ్19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు- తేలింది.

యధావిధిగా డిఎస్సీ, టెట్ పరీక్షలు

-షెడ్యూల్ వాయిదాను తిరస్కరించిన సుప్రీం



న్యూఢిల్లీ,మే 23 : ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది. ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సూచించింది. టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ-విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

పిల్లాడిని అడ్డు తొలగించుకునే కుట్ర

-బావిలో పడేసి చంపేసిన తల్లి రాక్షసి

సిద్దిపేట,మే 23 : అమ్మ ప్రేమను పంచాల్సిన ఓ తల్లి కన్న బిడ్డను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. 80 రోజుల పసికందును బావిలో పడేసి చంపేసింది. ఈ ఘటన దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మృతదేహాన్ని పోలీసులు గురువారం వెలికి తీశారు. గుర్తు తెలియని వ్యక్తులు తన కొడుకును అపహరించారని ఆ తల్లి కథ అల్లింది. పోలీసులను సైతం తప్పుదోవ పట్టించింది. చివరికి పోలీసుల ఎదుట తానే హత్య చేసినట్లు- ఒప్పుకుంది. దుబ్బాక సీఐ పొలెపు శ్రీనివాస్ వివరాల ప్రకారం.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రామగళ్ళ శ్రీమాన్, నంగునూరు మండలం నర్మెట్టకు చెందిన కవితకు మూడేళ్ల కిందట ప్రేమ వివాహం జరిగింది. వీరు పుల్లూరులోనే నివాసం ఉంటున్నారు. శ్రీమాన్ ఇటీవల రెండు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లి రావడంతో గ్రామంలో పరువు పోయిందని, అతని అమ్మమ్మ ఊరైన అప్పనపల్లిలో గత రెండు నెలల నుంచి ఉంటున్నారు. ఎంతో ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త వేధింపులకు గురి చేస్తుండటంతో కవిత భర్తతో విడిపోవడానికి సిద్ధపడింది. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న పసికందును బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తీసుకెళ్లి గ్రామశివారులో ఉన్న పాడుబడిన వ్యవసాయ బావిలో విసిరేసి వెళ్లిపోయింది. తన దగ్గర నుంచి ఇద్దరు ముసుగు వేసుకొని వచ్చిన దుండగులు బాబును ఎత్తుకెళ్లారని చెప్పి, అందరిని తప్పుదోవ పట్టిస్తూ కిడ్నాప్ జరిగినట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. చివరికి తల్లే హత్య చేసినట్లు- గుర్తించారు.

కేంద్రానికి భారీగా డివిడెండ్

-2.69 లక్షల కోట్ల రూపాయలు చెల్లించనున్న ఆర్‌బిఐ

ముంబై,మే 23 : కేంద్రంలోని మోదీ సర్కారుకి ఆర్‌బిఐ భారీగా నజరానా ఇస్తోంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వానికి రూ. 2.69 లక్షల కోట్ల డివిడెండ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవ్వబోతోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ 2.69 లక్షల కోట్ల రూపాయల రికార్డు డివిడెండ్‌ను చెల్లించనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్రానికి రూ. 2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయడానికి శుక్రవారం ఆమోదం తెలిపింది. కాగా, ఇటీవల కేంద్రం ప్రకటించిన యూనియన్ బడ్జెట్‌లో ఆర్‌బిఐ సహా ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో కేంద్ర ఖజానాకు రూ.2.56 లక్షల కోట్లు సమకూరుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే, ఇప్పుడు ఒక్క ఆర్‌బీఐనే అంచనాకు మించి డివిడెండ్ కేంద్రానికి చెల్లిస్తోంది.ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన, భారత రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల 616వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

అవును నేనే లేఖ రాసా

-అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న

-కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి

-ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా

-ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మే 23 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. 'నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ-. కేసీఆర్ మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబరపడొద్దని.. వాళ్లకు కోవర్టు కొంచెం చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు- తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్నటువంటి విషయాలను దాదాపు నాలుగు రోజుల్లో తెలంగాణ ప్రజలు అనుకుంటున్న-న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

కవిత లేఖపై స్పందించాల్సిన అవసరం లేదు

-డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని

-కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే 23 : కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు.కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్‌ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్‌ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.

చిప్స్ దొంగతనం పేరుతో బాలుడికి చివాట్లు

-తట్టుకోలేక ఆత్మహత్యచేసుకున్న బాలుడు

కోల్‌కతా,మే 23 : చేయని దొంగతనానికి తనను తిట్టడమే గాకుండా, చెంప వాయించడంతో తట్టుకోలేని పన్నెండేళ్ల బాలుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద సంఘటన కోల్‌కతా లోని పశ్చిమ మేదినీపుర్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బజార్ ప్రాంతానికి చెందిన కృష్ణేందు దాస్ (12) చిప్స్ కొనుక్కోడానికి అదే ప్రాంతం లోని శుభాంకర్ దీక్షిత్ అనే వ్యక్తి దుకాణానికి వెళ్లాడు. ఆ సమయంలో దుకాణదారుడు లేకపోవడంతో అక్కడే ఉన్న ఓ ప్యాకెట్ తీసుకుని వచ్చాడు. బాలుడు చిప్స్ పాకెట్ పట్టుకొని వెళ్తుండడం గమనించిన దుకాణదారుడు బాలుడి వెంటపడి పట్టుకున్నాడు. అందరి ముందు చెంపదెబ్బ కొట్టి దుకాణం నుంచి చిప్స్ దొంగిలించాడని అందరికీ చూపిస్తూ రోడ్డు పైనే బాలుడితో గుంజీలు తీయించాడు. తాను మళ్లీ డబ్బులు ఇద్దామని అనుకొనే పాకెట్ తీసుకున్నానని చెప్పినప్పటికీ వినకుండా బాలుడి తల్లిని కూడా రోడ్డు పైకి పిలిపించి జరిగిన విషయం చెప్పాడు. దీంతో కోపంతో ఆమె కూడా బాలుడిని చెంపదెబ్బ కొట్టింది. తల్లితోపాటు- ఇంటికి తిరిగొచ్చిన బాలుడు మరో గది లోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. ఎన్నిసార్లు పిలిచినా బాలుడు తలుపు తీయక పోవడంతో అతడి తల్లి, పక్కింటి వారి సహాయంతో తలుపు పగులగొట్టి చూడగా, అప్పటికే అతడు స్పృహ తప్పి పడి ఉన్నాడని, నోటి నుంచి నురగ కారుతుండడంతో ఆస్పత్రికి తరలించారని పోలీసులు పేర్కొన్నారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. బాలుడి రూమ్‌లో సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. తాను షాప్‌లో దొంగతనం చేయలేదని, షాప్ అంకుల్ లేకపోవడంతో తిరిగి వస్తుండగా, రోడ్డు పక్కన పడున్న లేస్ పాకెట్ కనిపించిందని రాశాడు. తనకు కుర్‌కురే అంటే చాలా ఇష్టం కాబట్టి అది తీసుకున్నానని, దుకాణదారుడు దానిని తన షాప్ లోని పాకెట్ అనుకున్నాడని లెటర్‌లో పేర్కొన్నాడు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని దుకాణదారుడు పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

ఐదేళ్ల జగన్ హయాంలో ఎన్నడూ లేని విధ్వంసం

-దీన్నిచక్కబెట్టేందుకు కనీసం పదేళ్లు పట్టేలా ఉంది

-ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేస్తూ వెళుతున్నాం

-2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు

-బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు

-కేంద్రం అనుమతివ్వగానే పనులు ప్రారంభిస్తాం

-గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఎపిని మార్చబోతున్నాం

-అమరావతిని రాజధానిగా నోటిఫైచేయాలని కోరాం

-మీడియా సమావేశంలో చంద్రబాబు వెల్లడి

న్యూఢిల్లీ,మే 23 : వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముందెన్నడూ లేని విధంగా విధ్వంసం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ చేసిన విధ్వంసానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే పదేళ్లు పడుతుందని తెలిపారు. ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమకు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీలు అవుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రాష్ట్ర సమస్యలను ఆయన కేంద్ర మంత్రులకు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం రాత్రి ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరంపై సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు చేస్తున్నాం. డయాఫ్రమ్ వాల్‌ను వైసీపీ ప్రభుత్వం నీళ్లలో కలిపేసింది. నాణ్యతలో రాజీపడకుండా పోలవరం నిర్మిస్తాం. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ అభ్యంతరం ఉండదు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు అవుతుంది. బనకచర్ల ప్రాజెక్ట్ ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది. సముద్రంలోకి వెళ్లే నీళ్లనే బనకచర్లకు మళ్లిస్తాం' అని అన్నారు. అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 గురించి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఏపీలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరామన్నారు. సంపద సృష్టించాలంటే కొత్త విధానాలు తీసుకురావాలన్నారు. ఆర్థిక సాయం మాత్రమే కాదు.. అనుకూలమైన ప్రతిపాదనలు కూడా కావాలని అడిగినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి 10ఏళ్లు పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో పెట్టి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.1.20లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నా. సూర్యఘర్ కింద 35లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 10వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం. సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. మా ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి. రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీని కోరాం. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన రాజ్‌నాథ్‌సింగ్‌కు అభినందనలు తెలిపాను. జగ్గయ్యపేట-దోలకొండ క్లస్టర్‌లో 6వేల ఎకరాలు అందుబాటులో ఉంది. ఈ క్లస్టర్‌లో మిసైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాం. లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రం ఏర్పాటు- చేయాలని కోరాం. విశాఖ- అనకాపల్లి క్లస్టర్‌లో నేవల్ ఎక్స్‌పర్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు- చేయాలని కోరాం. కర్నూలు- ఓర్వకల్లు క్లస్టర్‌లో మిలిటరీ డ్రోన్లు, రోబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెట్స్ తయారీ చేయాలని కోరాం. తిరుపతి ఐఐటీ-లో డీఆర్‌డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టాలని కోరాం. మా ప్రతిపాదనలకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరితే పరిశీలిస్తామని చెప్పారు. కుసుమ్ కింద 2వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతిచ్చింది. ఏపీ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారబోతోంది. గ్రీన్ ఎనర్జీ ద్వారా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు వీలవుతుందని బాబు అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లు- ఖర్చవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. సముద్రంలో కలిసే నీళ్లను పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తరలిస్తాం. కేంద్రం అనుమతి ఇవ్వగానే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. నిధులు ఇవ్వాలని ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరాం' అని చంద్రబాబు తెలిపారు.

భారతీయ కళలకు అంతర్జాతీయ గుర్తింపు

-నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రదర్శనలు

ముంబై,మే 23 : న్యూయార్క్ నగరంలో 'నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్' కార్యక్రమాన్ని జరపనున్నట్లు రిలయన్స్ అధినేత ఆర్యనీతా అంబానీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 12 నుంచి 14 వరకూ నిర్వహించనున్నారు. భారతీయ కళలను పరిక్షించడానికి రిలయన్స్ సంస్థ అధ్యక్షుడు ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ను 2023 మార్చి 31న ఏర్పాటు చేశారు. తాజాగా ఈ సంస్థ కీలక ప్రకటన చేసింది. లింకన్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంగీతం, థియేటర్, ఫ్యాషన్, పంటకాలతో వివిధ భారతీయ కళారూపాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ ఇండియా వీకెండ్ మొదటి ఎడిషన్‌తో అంతర్జాతీయంగా ఓ మైలురాయి అరంగేట్రం చేయనుంది. మూడు రోజుల ఈ వేడుకలో 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్ : సివిలైజేషన్ టు-నేషన్' ముఖ్యమైనది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద థియేట్రికల్ ప్రొడక్షన్. ఇందులో దాదాపు 100 మందికి పైగా కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. వీరిలో టోనీ, ఎమ్మీ అవార్డులు అందుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి నీతా అంబానీ మాట్లాడుతూ.. భారతదేశపు అత్యుత్తమ కళలను ప్రపంచానికి ప్రదర్శించడమే ఎన్‌ఎంఎసిసి ప్రధాన లక్ష్యమని అన్నారు. న్యూయార్క్‌లో జరిగే ఈ మూడు రోజుల వేడుక తమ ప్రయాణంలో మొదటి అడుగు అవుతుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక లింకన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగడం.. అందులో మన గొప్ప సంస్కృతిని పంచుకోవడానికి ఉత్సహంగా ఉందని అన్నారు.

రష్యాకు చేరుకున్న భారత ఎంపిల బృందం

-కనిమొళి సారథ్యంలో ప్రత్యేక విమానంలో మాస్కో చేరిక

-మధ్యలో డ్రోన్ దాడులతో విమానానికి అంతరాయం

న్యూఢిల్లీ,మే 23 : భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళ్లుతున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతికష్టం మీద దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో ముప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డోమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల బృందానికి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు. ఈ బృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్, ఎన్‌సి ఎంపి మిమాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజెష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్ , కొందరు రాయబారులు ఉన్నారు. పఃన రాత్రంతా గంటల తరబడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికారులు వెంటనే స్పందించారు. ఈ క్రమంలో పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద 153 విమానాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి సమీక్షించుకుని తాము తాత్కాలిక విమాన యాన ఆంక్షలకు దిగినట్లు- అధికారులు తెలిపారు. పలు విమానాశ్రయాలను కొద్ది సేపు మూసివేశారు. మాస్కోకు రావల్సిన విమానాలను వేరే ప్రాంతాలకు తరలించారు. డ్రోన్ల దాడులు, విమానాల రాకపోకలపై ప్రభావం గురించి అధికార వర్గాలు పెద్దగా స్పందించారు. నిర్థిష్ట కారణాలను తెలియచేయలేదు. భారత పార్లమెంటేరియన్లతో కూడిన బృందం తొలి విడత పర్యటనలో అపశృతి అధికార వర్గాలలో కలవరానికి దారితీసింది. దాడులలో విమానానికి ఎటువంటి ముప్పు తలెత్తకపోవడం పట్ల అంతా ఊపిరి పీల్చుకున్నారు. టర్కీ దౌత్యంతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఇటీవలే జరిగిన శాంతి చర్చలలో ఎటువంటి సత్ఫలితం లేదనే విషయం ఇప్పుడు మాస్కో చుట్టు-పక్కల ఉక్రెయిన్ సాగించిన డ్రోన్ల దాడులతో తేటతెల్లం అయింది. ప్రత్యేకించి మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలోని ఎలెట్స్ పట్టణం భారీ సంఖ్యలో డ్రోన్ల దాడికి గురైందని ఆర్టీవిఐ న్యూస్ పోర్టల్ తెలిపింది. కనిమొళి సారథ్య బృందం రష్యాలోని పలువురు ఉన్నతాధికారులతో, రాయబారులతో , మేధోవర్గంతో మాట్లాడుతుంది.

గుడికి విరాళం

ముత్తారం.మే.23.: ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి అదే గ్రామానికి చెందిన బర్ల సంధ్య-రునిల్ కుమార్ దంపతుల పేరున విరాళంగా రూ.20,000 ల చెక్కును అందచేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రునీల్ కుమార్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో టిపిసిసి సభ్యుడి జన్మదిన వేడుక

శంకరపట్నం,మే 23,: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి, టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై శ్రీనివాస్ గౌడ్‌ను శాలువా, పూలమాలతో సత్కరించి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతూ.....గత 40 ఏళ్లుగా ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా శ్రీనివాస్ గౌడ్ అంకితభావంతో పనిచేస్తూ పార్టీకి అందిస్తున్న సేవలు మరువలేనివని, నాటి మాజీ ఎమ్మెల్యే సాయి రెడ్డి నుండి ఇప్పటి వరకు నాయకుల గెలుపు కోసం శ్రీనివాస్ గౌడ్ అహర్నిశలు కృషి చేశారని ప్రశంసించారు.పెద్దలు శ్రీనివాస్ గౌడ్ కు మరింత గుర్తింపు వచ్చేలా పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీనివాస్ గౌడ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు కుంకుమ పువ్వు తీసుకుంటే.. కేవలం 8 వారాలలో ఈ మార్పు చూడోచ్చు!

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఏదంటే టక్కున గుర్తొచ్చేది కుంకుమపువ్వు. ఈ పువ్వు ఉత్పత్తికి సాగు చేసే విధానం కారణంగా, కుంకుమపువ్వు ధర అత్యధికంగా ఉంటుంది. నిజానికి.. ఇతర మసాలా దినుసుల కంటే కుంకుమపువ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఎక్కువ. అవేంటో తెలుసుకుందాం.. కొన్నిసార్లు కోపం రావడం, కొన్నిసార్లు ఏడవడం.. ఇలాంటి మానసిక కల్లోలం తరచుగా రావడం అస్సలు మంచిది కాదు. ఈ పరిస్థితిలో కుంకుమపువ్వు సహాయం తీసుకోవచ్చు. కుంకుమపువ్వు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతుందని, డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆందోళనను తగ్గించడంలోనూ కుంకుమ పువ్వు సహాయపడుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆహారంలో కుంకుమపువ్వును తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా కుంకుమపువ్వు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రీ-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ సమస్యకు కుంకుమపువ్వు మేలు చేస్తుంది. అంటే రుతుక్రమం రాకముందే కలిగే మానసిక, శారీరక అనారోగ్యాన్ని కుంకుమపువ్వు దూరం చేస్తుంది. కాలు నొప్పి, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలను నియంత్రిస్తుంది. రోజూ కుంకుమపువ్వు కలిపిన టీ లేదా పాలు తాగడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. కుంకుమపువ్వు ఆకలిని అణిచివేసి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఊబకాయాన్ని నివారిస్తాయి. జీవక్రియ రుగ్మతలను తొలగిస్తాయి. కుంకుమపువ్వు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కుంకుమపువ్వులోని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె సమస్యలను నివారించడానికి ఆహారంలో కుంకుమపువ్వు తీసుకోవచ్చు. రోజువారీ ఆహారంలో కొద్దిగా కుంకుమపువ్వు తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కుంకుమపువ్వు కేవలం 8 వారాలలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. కుంకుమపువ్వు టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇదిచెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి.అలాగే తగినంత నీళ్లు త్రాగాలి.దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

సింగరేణి ప్రాంతంలో అందరినీ

పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

- సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు
- త్వరలో పూర్తి కార్యాచరణతో ఎం ఓ యు
- అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

గోదావరిఖని ప్రతినిధి : సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనపై కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో చర్చించారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు. త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వారు తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు సాధించిందని కార్మికులు, సమీప గ్రామాల ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడితే అది అన్నిటికన్నా పెద్ద సంక్షేమ కార్యక్రమం అవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా అందరినీ గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చున్నారు. సింగరేణి ఛైర్మన్ ఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువమంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివి ఉన్నారని, పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతున్నారని, అటువంటి వారి కోసం అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి పై చదువులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశం సింగరేణి సంస్థకు ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు చాలా మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పట్టాలను సాధించారని తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థను సందర్శించిన వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణిని ఛైర్మన్ అధికారులు ఘనంగా సన్మానించారు. ఓపెన్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ (అకాడెమిక్) ప్రొఫెసర్ పుష్ప ఘంటా చక్రపాణి, డైరెక్టర్ (యూ జీ సీ-డీ ఈ బీ ఎఫైర్స్) ప్రొఫెసర్ పల్లవి కబ్డే, పీ ఆర్ ఓ డాక్టర్ వేణుగోపాల్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం (హెచ్ ఆర్ డి) రఘుపతి, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

దేశంవైపు చూడటానికే భయపడేలా చేసిన సైనికులు

- ప్రపంచదేశాలకు భారతశక్తిని చూపించారు
- ఉగ్రకుట్రలను చీల్చి దేశమంతా ఒక్కటయ్యింది
- పెద్దపల్లి పట్టణంలో త్రివర్ణపతాకాలతో తిరంగార్యాలీ

పెద్దపల్లి ప్రతినిధి : దేశప్రజల మధ్య మతవిద్వేశాలు రెచ్చగొట్టడం ద్వారా దేశ సమగ్రతను దెబ్బతీయాలని ముస్లీం ఉగ్రవాదులు పన్నిన కుట్రకు భారతీయులమంతా ఒక్కటేనని చాటి ఉగ్రకుట్రలను చీల్చి దేశభక్తిని చాటుకోవడం గొప్ప విషయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. కేంద్రప్రభుత్వ ఇచ్చిన పిలుపులో భాగంగా జమ్మూ కాశ్మీరులోని పహెల్గాం వద్ద ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకార దాడులను చేసి పాకిస్తాన్ దేశానికి తగిన గుణపాఠం చెప్పిన దేశ సైనికుల వెంట తామున్నమని పేర్కొంటూ జిల్లాకేంద్రంలో శుక్రవారం తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, పాకిస్తానుతో జరిపిన యుద్ధంతో ప్రపంచదేశాలు భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే ఘడఘడలాడేలా చేశారని అభినందించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో 34నిమిషాల్లోనే శత్రుదేశంలోకి చొరబడిమరీ ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయడం ఎవరూ ఊహించి ఉండరన్నారు. భారతదేశంతో పెట్టుకోవాలంటే ఒకటికిరెండుసార్లు ఆలోచించే పరిస్తితి కల్పించారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి దేశంకోసం వీరోచితంగా పోరాడే సైనికులే దేశానికి శ్రీరామరక్షగా వారు అభివర్ణించారు. **పాకిస్తానుకు బుద్ధిచెప్పినం - ఆరీఫ్, సైనికుడు** పహల్గాంలో జరిగిన ఘోరకలి తర్వాత పాకిస్తానుపై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకోవాలని భావించినట్లు ఆపరేషన్ సింధూరులో పాల్గొన్న సైనికుడు ఆరీఫ్ తెలిపారు. దేశమంతా ఒక్కటిగా నిలిచి మావెనకాల ఉన్నారనే విషయం మాకు గర్వంగా ఉందనిపించిందన్నారు. యువత సైన్యంలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆరీఫును ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి సన్మానించారు. **తివర్ణశోభితమైన తిరంగార్యాలీ :** సిటిజన్ ఫర్ నేషన్ సెక్యూరిటీ ఆద్వర్యంలో జరిగిన తిరంగార్యాలీకి జనాలు భారీగా తరలివచ్చారు. పట్టణానికి చెందిన వ్యాపారులు, ఉద్యోగులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, న్యాయవాదులు స్వచ్ఛందంగా ర్యాలిలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి భారత్ మాతా కీ జై, జైజవాన్ జై కిసాన్, తదితర నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య, నాయకులు కర్రె సంజీవ రెడ్డి, కందుల సధ్యారాణి, ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్ష సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జంగ చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్ బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, కన్నం అంజయ్య, గనవేని రాజేందర్, ఎండి ఫహీం, బర్ల రమేష్ బాబు, మంథెన క్రిష్ణ, పుట్ట రవి, మౌఠం నర్సింగం, మొలుగూరి రాజవీరు, తుడి రవీందర్, గౌరిషెట్టి సత్యనారాయన, కంకణాల జ్యోతీబసు, చాతరాజు రమేష్, మిట్టపల్లి వెంకటేషం, పిట్ట వినయ్, మేరుగు రవీందర్, ముస్త్యాల సంతోష్, కోల హిమగిరి, చాతరాజు నరేష్, పంపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి అనుగ్రహంతో

ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 23: ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని డాలర్ మెడోస్ నందు గల శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహ శర్మ, రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

టెర్రరిస్ట్ యూనివర్సిటీలను ధ్వంసం చేసిన

ఇండియన్ ఆర్మీకి సెల్యూట్...

◆ జమ్మికుంట తిరంగా యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...

జమ్మికుంట మే 23 : ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సాయంత్రం పట్టణంలోని గాంధీ చౌరస్తా నుంచి భారీ తిరంగా ర్యాలీని అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గం లో ఉగ్రవాదులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, ఉగ్ర మూకుల దాడిని యావత్ దేశం ముక్తకంఠంతో ఖండించిందని తెలిపారు. ఉగ్రవాదుల చర్యలతో భారతీయుల రక్తం మరిగిపోయిందన్నారు. టెర్రరిస్టులకు పాకిస్తాన్ దేశం అడ్డగా మారిందని , అనేక ఉగ్ర సంస్థలు ఇక్కడి పాకిస్తాన్ కేంద్రంగానే (టెర్రరిస్ట్ యూనివర్సిటీ) తమ సంస్థ కార్యకారపాలను కొనసాగిస్తున్నాయన్నారు. అందుకే ఉగ్రముకల సంస్థల (యూనివర్సిటీ) లను, ఉగ్రవాదుల ఏరివైతే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టిందని, అందులో భాగంగా దేశ త్రివిధ దళాలకు, సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ తమ సత్తా చాటి , దేశశక్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. టెర్రరిస్ట్ స్థావరాలను పూర్తిస్థాయిలో భారత సైన్యం మట్టు పెట్టిందని, వందమంది ఉగ్రవాదులను , ఉగ్ర ముఖ్య నేతలను ఇండియన్ ఆర్మీ హత మార్చిందని పేర్కొన్నారు . దీంతో దాయాది దేశం, ఉగ్రముకలు తోక ముడిచాయని, మూడు రోజుల్లోనే కాళ్ల బేరానికి వచ్చాయన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని, 26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు. పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు. చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధాన మంత్రి తో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారిందన్నారు. భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో పాకిస్థాన్ కు నిద్రలేని కాలరాత్రులు గడిపేలాచేశారని, రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, జమ్మికుంట రూరల్ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, వీణవంక అధ్యక్షులు నరేష్, హుజూరాబాద్ అధ్యక్షులు తుర్పాటి రాజు, మాజీ జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, శీలం శ్రీను, పుప్పాల రఘు, వ్యాపారవేత్త ఆకుల రాజయ్య, సామల ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగితే అనేక వ్యాధులు పరార్.. అద్భుతమైన హోమ్ రెమిడీస్

ప్రస్తుతం చాలా మందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. కొన్ని హెూమ్ రెమీడిస్ పాటించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అయితే ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తాగినట్లయితే శరీరంలోని కొన్ని సమస్యలు తొలగిపోతాయి. అల్లం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. అన్ని వేళలా మందులు తీసుకునే బదులు, మీరు వంటగదిలోని కొన్ని వస్తువులపై ఆధారపడవచ్చు. అటువంటి పదార్థాలలో ఒకటి అల్లం. అల్లం అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. ఇందులో క్రోమియం, విటమిన్ సి, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ కూడా ఉన్నాయి. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడగలదు. మీరు టాన్సిల్ సమస్యలతో బాధపడుతుంటే మీకు అల్లం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. గొంతు నొప్పి నుండి టాన్సిలైటిస్ వరకు అన్నింటి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నాయి. అలాగే ఇవన్నీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అల్లం రసం కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో అల్లం రసం తాగడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం రసం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మేలు చేస్తుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా అల్లం రసం కలపండి. క్రమం తప్పకుండా తాగాలి. అప్పుడు తేడా మీకే అర్థమవుతుంది. మీరు రోజంతా చాలా ఉల్లాసంగా ఉండగలరు. అయితే మీరు నిద్రలేచి, ఖాళీ కడుపుతో ఈ అల్లం నీటిని తాగితే, మీరు కేవలం కొన్నింటితో బరువు తగ్గవచ్చు. అందుకే ఈరోజు నుండే అలవాటు చేసుకోండి. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. వీటిని అనుసరించే ముందు వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

డయాబెటిస్ ఎన్ని రకాలు..

ఎలా సంభవిస్తుంది? నివారణ చర్యలు ఏమిటి?

డయాబెటిస్ చాలా సాధారణ సమస్యగా మారుతోంది. నేడు ప్రతి ఇంట్లో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. భారతదేశంలో ఈ సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు యువత చిన్న వయస్సులోనే ఈ వ్యాధికి గురవుతున్నారు. డయాబెటిస్ అనేది చాలా తీవ్రమైన సమస్య. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల కారణంగా సంభవిస్తుంది. దానిని నియంత్రించకపోతే అది క్రమంగా శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రకారం, 2030 నాటికి భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రెట్టింపు అవుతుంది. మధుమేహం రావడానికి గల కారణాలను, దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం. మధుమేహం అంటే ఏమిటి? శరీరంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగినప్పుడు ఈ సమస్యను డయాబెటిస్ అంటారు. వాస్తవానికి, శరీరంలోని రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించే పని ఇన్సులిన్ ద్వారా జరుగుతుంది. ఇది ప్యాంక్రియాస్‌లో ఉత్పత్తి అవుతుంది. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి అయిన తర్వాత రక్తంలో ఉండే గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల క్లోమం తగినంత పరిమాణంలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోయినప్పుడు, శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరిగి మధుమేహం సమస్య ప్రారంభమవుతుంది. మధుమేహం రకాలు మధుమేహం ప్రధానంగా రెండు రకాలుగా విభజించబడింది: టైప్-1, టైప్-2 మధుమేహం. ప్యాంక్రియాస్‌లో ఏదైనా లోపం కారణంగా చిన్నతనం నుండి ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు, పిల్లవాడు టైప్-1 డయాబెటిస్‌కు గురవుతాడు. అతని శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవటం వలన అతని జీవితాంతం ఇన్సులిన్ ఇవ్వబడుతుంది. టైప్-2 మధుమేహం మన అనారోగ్య జీవనశైలి కారణంగా వయస్సు పెరిగేకొద్దీ వస్తుంది. కానీ ఈ రోజుల్లో యువత అనారోగ్య జీవనశైలి చిన్న వయస్సులోనే టైప్-2 డయాబెటిస్‌కు కారణం అవుతోంది. టైప్ 2 డయాబెటిస్‌కు కారణాలు అనారోగ్య జీవనశైలి ఒత్తిడి బయట జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం క్రమరహిత జీవనశైలి తక్కువ శారీరక శ్రమ ఊబకాయం మధుమేహం నివారణ జీవనశైలి మెరుగుదల ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, సీజనల్ పండ్లను తీసుకోవడం తగినంత నీరు తాగడం ఒత్తిడిని తగ్గించండి శారీరకంగా చురుకుగా ఉండటం రోజూ అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయడం స్థూలకాయాన్ని నియంత్రిస్తుంది కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి వ్యాధులను నివారించడం బయట జంక్, ఫాస్ట్ ఫుడ్ తక్కువగా తినండి

బాడీ మసాజ్ ఎందుకు, ఎవరికి అవసరం..? తప్పక తెలుసుకోవాలి.

వయసు యాభై దాటితే మీ దినచర్యలో బాడీ మసాజ్ కూడ చేర్చుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. 45 నుంచి 50 దాటితే శరీరం లోపల ఉండే భాగాల ఎదుగుదల ఆగిపోయి అరుగుదల క్రమంగా మొదలవుతుంది. ఫలితంగా పని సామర్థ్యం తగ్గి కాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పులు, బ్యాక్ పెయిన్ వంటి రుగ్మతలు వేధిస్తుంటాయి. వీటికి చెక్ పెట్టాలంటే రెగ్యులర్ బాడీ మసాజ్ చాలా అవసరం. ఇందుకోసం మన ఇంట్లోనే రోజూ ఉదయం స్నానం చేయడానికి ఓ అరగంట ముందు 10-15 నిమిషాల పాటు మనకు మనంగా బాడీ మసాజ్ చేసుకుంటే సరిపోతుంది. బాడీ పెయిన్స్ మరీ ఎక్కువగా ఉంటే ఫిజియోథెరపీ వంటివి తప్పవు. బాడీ మసాజ్‌తో ఒళ్లు నొప్పులు రాకుండా ఉంటాయి. ముందే ఒంటి నొప్పులతో ఇబ్బంది పడుతున్నట్టయితే అవి తగ్గిపోతాయంటున్నారు. ఇంట్లోనే బాడీ మసాజ్ ఎలా చేసుకోవాలి.. ఆరోగ్య ప్రయోజనాలేంటో కూడా తెలుసుకుందాం.. ఇంట్లోనే బాడీ మసాజ్ చేసుకోడానికి కొబ్బరి నూనె లేదా బాదం నూనెను ఉదయం స్నానానికి వెళ్ళేముందు ఓ పది పదిహేను నిమిషాల పాటు ఆయిల్‌తో బాడీ మసాజ్ క్రమం తప్పకుండా చేసుకుంటే..చక్కటి ఫలితం ఉంటుంది. ఇందుకోసం కావాలంటే మంచి ఆయుర్వేద పెయిన్ రిలీఫ్ ఆయిల్ వాడినా మంచి ఫలితాలే వస్తాయి. మసాజ్ కోసం కావాల్సిన ఆయిల్ తీసుకుని మన చేతి వేళ్ళతోనే రాపిడి ప్రెషర్ తో ఒళ్ళంతా పట్టించాలి. ఓ పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. రోజూ క్రమం తప్పకుండా ఇలా చేస్తూ ఉంటే ఒళ్లు నొప్పులు మన దరి చేరవంటున్నారు. బాడీ పెయిన్స్ విషయంలో ముందే జాగ్రత్త పడటం చాలా అవసరం అంటున్నారు నిపుణులు. లేదంటే ఆ తర్వాత వైద్యం కోసం, ఫిజియోథెరపీ మెడిసిన్లు అంటూ ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటి జాయింట్ పెయిన్స్, బాడీ పెయిన్స్ మరింత తీవ్రమైతే వేలకు వేలు పెట్టి ఖరీదైన సర్జరీలు, టెన్షన్లు తప్పవని నిపుణులు సూచిస్తున్నారు. ఒళ్లు నొప్పుల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు అనేక మంది ఉన్నారు. కాబట్టి రోజూ మనం బాడీ మసాజ్ అలవాటు చేసుకుంటే.. ఎన్నో అనారోగ్య సమస్యలను రాకుండా ముందే అడ్డుకోగలం అంటున్నారు. ప్రతిరోజూ మార్నింగ్ వాక్ తరువాత రెగ్యులర్‌గా బాడీ మసాజ్ చేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదంటున్నారు. బాడీ మసాజ్ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఒకటి, రెండు కాదు.. ఏకంగా 25 రకాల లాభాలు ఉన్నాయని వైద్యులు, నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బాడీ మసాజ్ వలన రక్తప్రసరణ బాగా మెరుగవుతుంది. లో బ్లడ్ ప్రెషర్ ను నియంత్రిస్తుంది. ఒత్తిడిని బాగా తగ్గిస్తుంది. మజిల్స్ టెన్షన్ ని తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బాడీ పెయిన్స్ రాకుండా ఉంటాయి. ఆల్రెడీ బాడీ పెయిన్స్ ఉంటే తగ్గుతాయి.

ఆ దేశంలో కొన్ని రకాల కాస్మెటిక్ ఉత్పత్తులతో తీవ్ర అనారోగ్యం.. వాటి అమ్మకం, వినియోగంపై నిషేధం..

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కొన్ని రకాల మెడిసిన్స్ అమ్మకాలపై నిషేధం విధించింది. ముఖ్యంగా మైక్రోడెర్మాబ్రేషన్ వంటి కొన్ని కాస్మెటిక్ విధానాలకు ఉపయోగించే ముందులు లేదా కాస్మెటిక్ సర్జరీ తర్వాత నొప్పిని తగ్గించడానికి అమ్మే ఓవర్-ది-కౌంటర్ అనాల్జెసిక్ ఉత్పత్తులను ఉపయోగించవద్దని వినియోగదారులను హెచ్చరిస్తోంది. లేజర్ హెయిర్ రిమూవల్, టాటూయింగ్, చెవులు లేదా శరీరం మీద ఎక్కడైనా పియర్సింగ్ చేసినప్పుడు ఉపయోగిస్తున్న కొన్ని రకాల మందులపై నిషేధం విధించింది. అంతేకాదు ఫెడరల్ చట్టాన్ని ఉల్లంఘించి ఈ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసినందుకు ఆరు కంపెనీలకు, ఏజెన్సీలకు హెచ్చరిక లేఖలు జారీ చేసింది ప్రకారం ఈ ఉత్పత్తుల్లో కొన్ని లిడోకాయిన్ వంటి పదార్థాలను కలిగి ఉన్నాయని లేబుల్ చేయబడ్డాయి. ఇవి ఓవర్-ది-కౌంటర్ అంటే నొప్పి నివారణ ఉత్పత్తుల కోసం అనుమతించిన దానికంటే ఎక్కువ సాంద్రతలలో లిడోకాయిన్ వంటి పదార్థాలు ఉన్నట్లు తాము గుర్తించినట్లు చెప్పారు. డ్రగ్స్ కోసం కొత్త మార్కెటింగ్ కోడ్ "కొన్ని కాస్మెటిక్ చికిత్స చేసే సమయంలో ఈ ఉత్పత్తుల్లో క్రమరహిత హృదయ స్పందన, మూర్ఛ వంటి వ్యాధులకు కారకులుగా మారవచ్చు అని పేర్కొన్నారు. అంతేకాదు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కూడా కలుగుతున్నాయని తాము గుర్తించినట్లు.. ఈ ఉత్పత్తులు తీసుకుంటున్న వినియోగదారుడు తీసుకునే ఆహార పదార్థాలతో కూడా సంకర్షణ చెందుతాయి, "అని పేర్కొంది. "ఈ ఉత్పత్తులు వినియోగదారులకు ఆమోదయోగ్యంకాని నష్టాలను కలిగిస్తున్నాయని.. కనుక మార్కెట్లో వీటి అమ్మకాలపై నిషేధం విధించినట్లు జిల్ ఫర్మాన్, సెంటర్‌లో కంప్లైయన్స్ ఆఫీసర్స్ డైరెక్టర్ అన్నారు. గత దశాబ్దంలో ఇలాంటి ఉత్పత్తుల గురించి వినియోగదారులకు హెచ్చరికలు చేసినప్పటికీ, ఏజెన్సీ ఆన్‌లైన్ , రిటైల్ స్టోర్‌ల్లో అందుబాటులో ఉంచుతూ ప్రమాదకరమైన ఉత్పత్తులను అమ్మకాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. డుచెన్ మస్కులర్ డిస్ట్రోఫీకి స్టెరాయిడ్ ఉపయోగించని చికిత్సకు ఆమోదం తెలిపింది. అంతేకాదు ఈ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో లేదా ఉత్పత్తులు చట్టాన్ని ఉల్లంఘించలేదని తాము భావిస్తున్నట్లు వివరిస్తూ అందుకు తగిన సమాచారాన్ని అందించాలని.. తాము ఇచ్చిన నోటీసు అందుకున్న 15 రోజులలోపు ఈ కంపెనీ యాజమాన్యం ప్రతిస్పందించాలని కంపెనీలను కోరింది. ఇప్పటికే ఉత్పత్తి చేసిన మెడిసిన్స్ ను స్వాధీనం చేసుకోవడం లేదా ఉల్లంఘించే ఉత్పత్తుల తయారీని, పంపిణీని నిలిపివేయాలని సదరు కంపెనీలను కోరుతోంది. అంతేకాదు ఇందుకు సంబంధించిన కోర్టు ఆర్డర్‌తో సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మైక్రోడెర్మాబ్రేషన్ ఉత్పత్తులనులోకి ప్రవేశించకుండా, వినియోగదారుల వద్దకు చేరకుండా ఆపడానికి ఈ కంపెనీలలో కొన్నింటిని హిట్ లిస్ట్ లో ఉంచినట్లు పేర్కొంది.

బీర్ తాగితే ఒంటికి చలువ చేస్తుందా..? కిడ్నీలో రాళ్లు కరుగుతాయా?

ఎండాకాలం వస్తే మద్యం ప్రియులు బీర్లు తెగ సేవిస్తారు. అదెంటి అంటే.. బీర్ తాగితే ఒంటికి చలవు చేస్తుందని చెబుతారు. కానీ ఇది ఎంతమాత్రం కరెక్ట్ కాదంటున్నారు డాక్టర్లు. అందుకు ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవంటున్నారు. అంతేకాదు బీర్ తాగితే గుండెకు మంచిదనే ప్రచారాన్ని కూడా కొట్టి పారేస్తున్నారు. ఇక కొందరు బీర్ తాగడం వల్ల కిడ్నీల్లో రాళ్లు తగ్గుతాయని చాలామంది నమ్ముతారు. ఇది నిజం కాదని నెఫ్రోలాజిస్ట్‌లు నొక్కి చెబుతున్నారు. అయితే బీర్ తాగేవారు లావు అవుతారు అనడంలో కొంతమేర వాస్తవం ఉంది. అయితే బరువు పెరిగేందుకు ఇది మంచి పద్ధతి కాదు. ఒక గ్రాము ఆల్కాహాల్ సేవిస్తే 7 కేలరీలు శరీరానికి అందుతాయి. ఈ క్రమంలో బీర్ అధికంగా సేవిస్తే బరువు పెరుగుతారు. ఇక బీర్‌ను తలకు పట్టిస్తే.. షాంపులా వాడితే జుట్టు పెరుగుతుందన్నది మరికొందరి వాదన. జుట్టు కుదుళ్ల నుంచే బలంగా ఉండాలి. జుట్టుకు ఏదైనా రాసుకుంటే పెరుగుతుందనే దాన్ని సైన్స్ విశ్వసించదు అంటున్నారు డాక్టర్లు. ఆల్కాహాల్ కొద్ది మొత్తంలో తీసుకుంటే మంచిదని గతంలో పరిశోధనల్లో తేలింది. అయితే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్.. జనవరిలో విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఎంత మొత్తంలో ఆల్కాహాల్ తీసుకున్నా కూడా అది ఆరోగ్యానికి చేటే అని వెల్లడించింది. ఆల్కాహాల్ సేవనం పలు రకాల క్యాన్సర్లకు కారణం అవుతుంది. అయితే బీర్ కాకుండా ఇతర రకాల ఆల్కాహాల్ తీసుకునే వారికి లివర్ 5 ఏళ్లలో దెబ్బతింటే, బీర్ తాగే వారికి 10 సంవత్సరాల్లో దెబ్బతింటుందని కొందరు డాక్టర్స్ చెబుతున్నారు.

వ్యాపారం

నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..
పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..

ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో, ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..

పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్స్‌పై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పేట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.

ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ప్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.

పర్యాటకులకు శుభవార్త..
ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్

ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం

టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థానించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?

మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన

ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!

కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ

సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు.

పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లిల్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!

ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.

రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..

క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిటారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..

సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..

ఈ సమస్యలున్న వారు తినకూడదంట..

పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

విశ్వేజి

పెరుగు వర్సెస్ మజ్జిగ..

ఎండాకాలం ఏది తాగితే మంచిది? డాక్టర్లు ఏమంటున్నారంటే?

సీజన్లకు అనుగుణంగా ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. వేసవి కాలంలో చాలా మంది పెరుగు లేదా మజ్జిగను తీసుకోవడానికి ఇష్టపడతారు. ఈ రెండిటికీ వివిధ రకాల ఉపయోగాలు ఉన్నాయి. అయితే, పెరుగు మరియు మజ్జిగ రెండింటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనం ఇస్తుందనే విషయం పట్ల పోషకాహార నిపుణులు వివరణలు ఇస్తున్నారు. ఈ రెండు ఆహారాల్లో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి, అంటే ఇవి శరీరంలో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే అనేక మంచి ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అయితే పెరుగు లేదా మజ్జిగలో ఏది తాగితే మంచిది? వేసవిలో దేనిని తీసుకోవడం వలన మంచి ఫలితాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. పెరుగుతో ఆరోగ్య ప్రయోజనాలు పెరుగు అనేది ప్రోబయోటిక్ పవర్‌హౌస్‌గా పరిగణించబడుతుంది. ఇది లాక్టోబాసిల్లస్ అనే బ్యాక్టీరియాలతో నిండి ఉంటుంది, ఇవి పాలను పులియబెట్టినప్పుడు ఉత్పత్తి అవుతాయి. ఈ బ్యాక్టీరియాలు శరీరంలోని బ్యాక్టీరియాను సమతుల్యం చేస్తాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, మరియు పొట్టలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇది జీర్ణ సమస్యలు, పేగుల ఆరోగ్య సమస్యలు నివారించడంలో సహాయపడుతుంది. "తరచుగా శృంగారంలో పాల్గొంటే ఈ అరుదైన వ్యాధి వస్తుందట.. లక్షణాలు ఎలా ఉంటాయంటే?" పెరుగు పేగుల ఆరోగ్యాన్ని కాపాడడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. పెరుగులో ఉండే ప్రోటీన్, క్యాల్షియం, మరియు విటమిన్లు ఎముకలు మరియు కండరాల ఆరోగ్యానికి దోహదపడతాయి. కొన్నిటి ప్రకారం, ఇంట్లో సొంతంగా తయారుచేసిన పెరుగు ప్రోబయోటిక్స్‌ను ఎక్కువగా అందిస్తుంది, అలాగే అంగడీలలో అమ్మే పెరుగుల్లో ఈ ప్రోబయోటిక్స్ స్థాయిలు తక్కువగా ఉండొచ్చు. కాబట్టి, హోమ్‌మేడ్ పెరుగు ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయి. మజ్జిగ ఆరోగ్య ప్రయోజనాలు "%ఖస్త్రుుఎఱ తీుంఱ జూష్ట్రుశ్రీుశ్రీబ% 2025: ఉగాది రాశి ఫలాలు..విశ్వావసు నామ సంవత్సరంలో రాజయోగం ఎవరికి, కష్టాలు ఎవరికో చూడండి" మజ్జిగ అనేది పెరుగును నీటితో కలిపి తయారుచేసే ఒక తేలికపాటి పానీయం. ఇందులో కొవ్వు మరియు క్యాలరీలు తక్కువగా ఉంటాయి. మజ్జిగ తాగడం వల్ల శరీరానికి తేమను అందించి హైడ్రేషన్‌ని మెరుగుపరుస్తుంది. ఇది త్వరగా జీర్ణం అవుతుంది మరియు జీర్ణక్రియలో సహాయపడే బయో యాక్టివ్ ప్రోటీన్లతో నిండి ఉంటుంది. %ాశీషవతీవస దీఎ౼ాఛ్తీవంం ాశీఅఖు ాఱఅస్త్రష్ట ాజూవవఎష్ట్ర ఫ్ ఖఫ్ష్ట్రు ాబఎష్ట్రు్రాతీవంంవీవవ్ ఎ ాఅవఱఅఎఖు ఎవశ్రీబస్త్రబ% ఎండతో వడదెబ్బకు గురయ్యే వ్యక్తులు, బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు గ్లాస్ మజ్జిగ తాగడం వల్ల, వారి శరీరానికి తక్షణమే తేమ అందుతుంది మరియు డీహైడ్రేషన్ నివారించబడుతుంది. మజ్జిగ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది, మరియు పొట్ట ఉబ్బరం వంటి సమస్యలను నివారించడంలో కూడా సహాయపడుతుంది. పెరుగు లేదా మజ్జిగ: ఏది మంచిది? "%ఱశీఖుఎ ఖరతీశ్రీశ్రీస్త్రఎ ఱఅ్ వశ్రీబస్త్రబ%: మార్చి 25 మీ తలరాత ఎలా ఉండబోతోంది? మీ జీవితంలో ఎలా మార్పులు ఉంటాయో ఇక్కడ చూడండి" పెరుగు మరియు మజ్జిగ రెండింటి అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. మీ శరీరానికి ఏది అవసరమో దానిని ఎంచుకోవడం ఉత్తమం. %ాఎజవతీఅంవఎవత్% పెరుగు – ప్రోటీన్ మరియు ప్రోబయోటిక్స్ ఎక్కువ కావాలనుకుంటే, మరియు పొట్ట ఆరోగ్యం కాపాడుకోవాలనుకుంటే, పెరుగు ఉత్తమ ఎంపిక. ఇది కండరాల ఆరోగ్యానికి, ఎముకల సుదృఢత్వానికి ఎంతో సహాయపడుతుంది. మజ్జిగ – శరీరానికి తేమ అందించాలని, త్వరగా జీర్ణం కావాలని, లేదా ఎండలో గడిచాక డీహైడ్రేషన్ సమస్యను నివారించాలనుకుంటే, మజ్జిగ ఉత్తమంగా ఉంటుంది.

ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా..

అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రాగుల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు: కాల్షియం , ఐరన్ మాత్రమే కాదు, రాగులు అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి రాగులు చాలా మంచి ఆహారం. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది . దీనిలోని ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. చర్మాన్ని, జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇవి వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా కాపాడతాయి. శిశు వులకు మరియు పిల్లలకు రాగి జావ, రాగి పిండితో చేసిన ఆహారాలు చాలా ఆరోగ్యకరమైనవి. వారి ఎదుగుదలకు మరియు అభివృద్ధికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. %ాశ్రీంశీ =ఖుఎ% పీరియడ్స్ సమయంలో కలిస్తే ప్రెగ్నెన్సీ వస్తుందా? రాగులను ఆహారంలో ఎలా చేర్చుకోవాలి? రాగి పిండితో రొట్టెలు చేసుకోవచ్చు. ఇవి చాలా రుచికరంగా ఉంటాయి, ఆరోగ్యకరమైనవి . రాగి సంగటి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో చాలా ప్రసిద్ధమైన వంటకం. రాగి పిండితో జావ తయారుచేసి ఉదయం లేదా సాయంత్రం తీసుకోవచ్చు. ఇది తేలికగా ఉంటుంది, ఆరోగ్యకరమైనది. రాగి పిండితో దోసలు , ఇడ్లీలు కూడా తయారుచేసుకోవచ్చు. ఇవి రుచిగా , ఆరోగ్యకరంగా ఉంటాయి. వీటితో చేసిన లడ్డులు తయారుచేసి పిల్లలకు ఇవ్వవచ్చు. రాగి పిండిని ఉపయోగించి బిస్కెట్లు , కేకులు కూడా తయారుచేసుకోవచ్చు. రాగులు నిజంగానే సూపర్ ఫుడ్. వీటిలో కాల్షియం, ఐరన్ , ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. రాగులను మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మీ ఎముకలు బలంగా ఉండాలన్నా, రక్తహీనతను నివారించాలన్నా, బరువు తగ్గాలన్నా, డయాబెటిస్‌ను నియంత్రించాలన్నా, రాగులు మీకు సహాయపడతాయి. ఈ రోజు నుండే రాగులను మీ ఆహారంలో చేర్చుకోండి. ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి!

కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలను మట్టుబెట్టే వంటింటి చిట్కా!

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం అవసరం. అయితే, మన వంటింట్లోనే లభించే కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటి వాటిలో జీలకర్ర ఒకటి. జీలకర్ర కేవలం వంటలకు రుచిని ఇవ్వడమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా ఉదయాన్నే పరగడుపున జీలకర్ర నీరు తాగితే, మీ ఆరోగ్యంలో అద్భుతమైన మార్పులు చూడవచ్చు. జీలకర్ర నీరు ఒక సంప్రదాయ ఆయుర్వేద పద్ధతి. ఇది తరతరాలుగా ఆరోగ్య సమస్యలను నివారించడానికి ఉపయోగిస్తున్నారు. జీలకర్రలో విటమిన్లు, ఖనిజాలు , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. పరగడుపున జీలకర్ర నీరు తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: ఉదయాన్నే జీలకర్ర నీరు తాగడం వల్ల జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. జీలకర్రలో ఉండే థైమోల్ అనే సమ్మేళనం జీర్ణ ఎంజైమ్‌లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి , పోషకాలు శరీరం గ్రహించడానికి తోడ్పడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలతో బాధపడేవారికి జీలకర్ర నీరు ఒక గొప్ప పరిష్కారం. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేసి, జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: బరువు తగ్గాలనుకునే వారికి జీలకర్ర నీరు ఒక వరం లాంటిది. ఇది శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. జీలకర్ర జీవక్రియను వేగవంతం చేస్తుంది, దీని వల్ల ఎక్కువ కేలరీలు కరుగుతాయి. అంతేకాకుండా, ఇది ఆకలిని నియంత్రిస్తుంది, తద్వారా మీరు తక్కువ ఆహారం తీసుకుంటారు , బరువు తగ్గుతారు. జీలకర్ర నీరు శరీరంలో పేరుకుపోయిన విష పదార్థాలను తొలగించి, శరీరాన్ని శుభ్రపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: జీలకర్రలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఉదయాన్నే జీలకర్ర నీరు తాగడం వల్ల శరీరం రోజంతా శక్తివంతంగా ఉంటుంది. మీరు ఆరోగ్యంగా ఉంటారు. వాతావరణ మార్పుల వల్ల వచ్చే జలుబు, దగ్గు వంటి సాధారణ సమస్యలను నివారించడంలో జీలకర్ర నీరు సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: మధుమేహం ఉన్నవారికి జీలకర్ర నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. జీలకర్ర ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది . రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి తోడ్పడుతుంది. మధుమేహం రాకుండా నివారించడానికి కూడా జీలకర్ర నీరు సహాయపడుతుంది. చర్మం , జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: జీలకర్రలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని , జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇది చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా చేస్తుంది. మొటిమలు, మచ్చలు , ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో జీలకర్ర నీరు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచడానికి జీలకర్ర నీరు ఉపయోగపడుతుంది. శరీరానికి హైడ్రేషన్ అందిస్తుంది: ఉదయాన్నే పరగడుపున జీలకర్ర నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరానికి తగినంత నీరు అందడం చాలా ముఖ్యం. ఇది శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరం. జీలకర్ర నీరు కేవలం నీరు మాత్రమే కాదు, ఇది అనేక పోషకాలను కూడా కలిగి ఉంటుంది, ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంతోపాటు పోషణను కూడా అందిస్తుంది. జీలకర్ర నీరు ఎలా తయారు చేయాలి? జీలకర్ర నీరు తయారు చేయడం చాలా సులభం. ఒక గ్లాసు నీటిని తీసుకోండి. అందులో ఒక టీస్పూన్ జీలకర్ర వేయండి. నీటిని బాగా మరిగించండి. నీటిని చల్లారనివ్వండి. వడగట్టి, గోరువెచ్చగా ఉన్నప్పుడు త్రాగాలి. మీరు కావాలనుకుంటే, రుచి కోసం కొంచెం నిమ్మరసం లేదా తేనె కూడా కలుపుకోవచ్చు. తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి! ఉదయాన్నే పరగడుపున జీలకర్ర నీరు తాగడం అనేది మీ ఆరోగ్యానికి మీరు చేసే ఒక చిన్న పెట్టుబడి. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది , మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ సాధారణ అలవాటును మీ దినచర్యలో భాగంగా చేర్చుకోండి. ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి. ప్రకృతి ప్రసాదించిన ఈ అద్భుతమైన జీలకర్రను ఉపయోగించి, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి!

మార్కెట్

వొడాఫోన్ ఐడియాలో భారీగా పెరగనున్న కేంద్రం వాటా..!

దేశానికి చెందిన ప్రముఖ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియాలో వాటా పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనున్నది. స్పెక్ట్రమ్ వేలం బకాయిలకు బదులుగా వొడాఫోన్ ఐడియాలో వాటా తీసుకునేందుకు కేంద్రం అంగీకరించిందని.. రూ..36,950 కోట్ల విలువైన షేర్లను కొత్తగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకుందని ఆదివారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ పేర్కొంది. అప్పుల్లో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాలో 22.6 శాతం వాటాతో కేంద్రం అతిపెద్ద వాటాదారుగా ఉన్నది. కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ సెప్టెంబర్ 2021 సంస్కరణ, టెలికాం రంగానికి సపోర్ట్ ప్యాకేజీకి అనుగుణంగా తాత్కాలిక నిషేధం ముగిసిన తర్వాత తిరిగి చెల్లించాల్సిన వాయిదా వేసిన బకాయిలతో సహా స్పెక్ట్రమ్ వేలం బకాయిలను భారత ప్రభుత్వానికి జారీ చేసే ఈక్విటీ షేర్లుగా మార్చాలని నిర్ణయించింది. ఈక్విటీ షేర్లుగా మార్చాల్సిన మొత్తం రూ.36,950 కోట్లు అని ఫైలింగ్‌లో పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సహా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన ఆర్డర్ జారీ చేసిన తర్వాత 30 రోజుల్లోపు రూ.10 ముఖ విలువ కలిగిన రూ.3,695 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ఇష్యూ ధరకు జారీ చేయాలని వోడాఫోన్ ఐడియా (%ఎ×ా%) ఆదేశించినట్లు తెలిపింది. ఈక్విటీ షేర్లజారీ తర్వాత కంపెనీలో కేంద్ర ప్రభుత్వం వాటా ప్రస్తుతం ఉన్న 22.60 శాతం నుంచి 48.99శాతానికి పెరుగనున్నది. ప్రమోటర్లు కంపెనీపై కార్యాచరణ నియంత్రణను కొనసాగిస్తారని ఫైలింగ్‌లో పేర్కొంది.

పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్..

యూపీఐ, ఏటీఎం ద్వారా నగదు డ్రా!

సామాన్యుడి జీవితంలో పొదుపు అనేది ఒక ముఖ్యమైన భాగం. కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయి భవిష్యత్తు అవసరాల కోసం దాచుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఒక గొప్ప పథకం. కోట్లాది మంది ఉద్యోగులు తమ భవిష్యత్తును సురక్షితం చేసుకోవడానికి ఈపీఎఫ్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే, అత్యవసర పరిస్థితుల్లో ఈపీఎఫ్ నిధులను ఉపసంహరించుకోవడం కొన్నిసార్లు సంక్లిష్టంగా మారుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి, ఈపీఎఫ్ఓ ఇప్పుడు ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. యూపీఐ, ఏటీఎం ద్వారా నగదు డ్రా.. ఇకపై ఉద్యోగులు తమ పీఎఫ్ డబ్బులను యూపీఐ మరియు ఏటీఎం ద్వారా సులభంగా విత్‌డ్రా చేసుకోవచ్చు! ఇది వినడానికి ఎంతో సంతోషంగా ఉంది కదూ? ఈ కొత్త సదుపాయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ చేసిన ప్రతిపాదనలకు కార్మిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కార్మిక శాఖ కార్యదర్శి సుమిత్రా దావ్రా ఒక ప్రముఖ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. వచ్చే మే లేదా జూన్ నెల నుండి ఈ కొత్త విధానం అమలులోకి రానుంది. అప్పటి నుండి, ఉద్యోగులు తమ పీఎఫ్ ఖాతా నుండి డబ్బును విత్‌డ్రా చేయడానికి ఇకపై సుదీర్ఘ ప్రక్రియలను అనుసరించాల్సిన అవసరం లేదు. కేవలం యూపీఐ యాప్ లేదా ఏటీఎం కార్డు ఉంటే చాలు, క్షణాల్లో డబ్బు మీ చేతిలో ఉంటుంది. ఇక క్యూలు లేవు, కాగితపు పనులు లేవు! ప్రస్తుతం పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకోవడానికి ఉద్యోగులు చాలా ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం, ధ్రువీకరణ కోసం ఎదురు చూడటం, ఆ తర్వాత బ్యాంకు ఖాతాలోకి డబ్బు జమ కావడం.. ఇదంతా చాలా సమయం తీసుకునే ప్రక్రియ. అంతేకాకుండా, చాలా మందికి ఆన్‌లైన్ ప్రక్రియల గురించి అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కానీ, యూపీఐ , ఏటీఎం సదుపాయం అందుబాటులోకి వస్తే ఈ సమస్యలన్నీ తొలగిపోతాయి. యూపీఐ ద్వారా నిమిషాల్లో డబ్బు బదిలీ చేసుకోవచ్చు. ఏటీఎం ద్వారా ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇది నిజంగా ఒక గొప్ప మార్పు. లక్ష రూపాయల వరకు ఆటోమేటెడ్ విత్‌డ్రా! ఈ కొత్త విధానంలో మరో ప్రత్యేకత ఏమిటంటే, లక్ష రూపాయల వరకు విత్‌డ్రా చేసుకోవడానికి ఆటోమేటెడ్ సిస్టమ్ ఉంటుంది. అంటే, మీరు విత్‌డ్రా కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే, ఎలాంటి మానవ జోక్యం లేకుండా, సిస్టమ్ స్వయంచాలకంగా మీ అభ్యర్థనను ప్రాసెస్ చేస్తుంది. డబ్బును మీ ఖాతాకు బదిలీ చేస్తుంది. ఇది ప్రక్రియను మరింత వేగవంతంగా సులభతరంగా చేస్తుంది. లక్ష పెట్టుబడి పెడితే.. రూ. 2.81 కోట్లు ఇచ్చిన స్టాక్.. అదృష్టం అంటే ఇదే కదా..! యూపీఐ ద్వారా బ్యాలెన్స్ కూడా తెలుసుకోవచ్చు! ఇది మాత్రమే కాదు, యూపీఐ ద్వారా మీ పీఎఫ్ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉందో కూడా తెలుసుకోవచ్చు. అంటే, మీరు మీ ఫోన్‌లోనే మీ పీఎఫ్ ఖాతాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. ఇది నిజంగా అద్భుత అవకాశంగా చెప్పొకోవచ్చు. డిజిటలైజేషన్‌లో ఈపీఎఫ్ఓ ముందంజ! ఈపీఎఫ్ఓ డిజిటలైజేషన్‌లో గణనీయమైన పురోగతి సాధించిందని సుమిత్రా దావ్రా తెలిపారు. విత్‌డ్రా ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి 120కి పైగా డేటాబేస్‌లను ఏకీకృతం చేశారని చెప్పారు. దీని ఫలితంగా క్లెయిమ్ ప్రాసెసింగ్ సమయం కూడా కేవలం 3 రోజులకు తగ్గిందని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం 95 శాతం క్లెయిమ్‌లు ఆటోమేటెడ్ ప్రాసెస్ రూపంలో జరుగుతున్నాయని ఆమె తెలిపారు. యూపీఐ మరియు ఏటీఎం ద్వారా పీఎఫ్ విత్‌డ్రా ఆప్షన్ అనేది ఒక మైలురాయి అని, లక్షలాది మంది ఉద్యోగులకు దీనివల్ల ప్రయోజనం కలుగుతుందని దావ్రా పేర్కొన్నారు. ఈ కొత్త విధానం ద్వారా పీఎఫ్ విత్‌డ్రా ప్రక్రియ మరింత సులభతరం అవుతుంది . ఉద్యోగులకు మరింత సౌకర్యం లభిస్తుంది.

పిల్లలను కనడం... ఓ పెద్ద టాస్క్: దీపిక

బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె-రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్కటైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.

ఆ సినిమాలో రామ్‌చరణ్‌తో గిన్నెలు తోమించిన సుకుమార్

తండ్రికైన కొడుకుపైన మమకారం ఎక్కువే ఉంటుంది. కొడుకుకి ఏమైందని తెలిస్తే తండ్రి అల్లాడిపోతాడు. రామ్ చరణ్ విషయంలో చిరంజీవి కూడా ఓ సారి చాలా బాధని దిగమింగుకున్నాడట. మగధీర సినిమా సమయంలో చరణ్ కొన్ని ప్రమాదకరమైన స్టంట్స్ చేస్తుంటే చిరంజీవి చూడా ఎంతగానో భయపడ్డారంట. అప్పుడే తన తండ్రి కూడా చిరంజీవి చేసే స్టంట్స్ చూసి ఎంత బాధపడ్డారోనని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇదే కాక మెగా వారసుడిగా ఇండస్ట్రీకి వచ్చిన రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్‌గా ఎదిగాడు. ఆయనతో దర్శకుడు సుకుమార్ గిన్నెలు తోమించాడట. రామ్ చరణ్-సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన క్రేజీ ప్రాజెక్ట్ రంగస్థలం. ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఫేస్‌లోనే విభిన్న భావోద్వేగాలను పలికించి వాహ్ అనిపించాడు. అప్పట్లో నాన్ బాహుబలి రికార్డులు బ్రేక్ చేసన ఈ చిత్రం 200 కోట్లకుపైగా వసూళ్లని రాబట్టింది. చెవిటి వ్యక్తిగా రామ్ చరణ్ అద్భుతమైన నటనతో అదరగొట్టాడు. చిత్రంలో రామ్ చరణ్.. గిన్నెలు తోమడం, టాయిలెట్ తీసే సీన్లు ఉన్నాయి. అయితే ఆ సీన్స్ రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోచేత సుకుమార్ చేయించడంతో ఫ్యాన్స్ కాస్త అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు ఆ సీన్స్ ఏదైన జిమ్మిక్కులు చేసి తీద్దామన్నా కూడా రామ్ చరణ్ తానే స్వయంగా చేస్తానని అన్నాడట. ఈ విషయం చిరంజీవికి తెలిశాక ఆయన రియాక్షన్‌కి వావ్ అనాల్సిందే. రోజూ ఇంట్లో గిన్నెలు తోమే అలవాటు ఉన్నట్టుగా రామ్ చరణ్ ఆ సీన్‌లో చేశాడని, చాలా అనుభవం ఉన్న వ్యక్తిలాగా, బాగా పాత్రలో ఇన్‌వాల్వ్ అయి చేశాడని, అందుకే అది అంత సహజంగా వచ్చిందని ఆ సన్నివేశం గురించి సుకుమార్ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. చరణ్ అలా చేస్తుంటే మేము షాక్ అయ్యాం. చిరంజీవి ఈ సీన్ చూసి..ఈ సీన్ నువ్వే చేసి చూపించావ్ కదా చరణ్‌కి అని అడిగితే, లేదు సార్, నేను ఏం చెప్పలేదు. చరణ్ ఆ పాత్రని ఓన్ చేసుకొని నటించాడని సుకుమార్ అన్నాడట. చిరు అస్సలు నమ్మలేదు. అయితే రామ్ చరణ్ వంట చేసి రుచి చేసే సీన్ కూడా సహజంగా చేసాడని సుకుమార్ అన్నాడట. దానికి చిరు చాలా సర్‌ప్రైజ్ అయ్యాడట.

రష్మికకు మద్దతుగా నిలిచిన కొడవ

కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హోం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.

ఒకప్పుడు రూ. 2500 కోసం డ్యాన్స్ చేసిన బ్యూటీ

కోలీవుడ్ ఇండస్ట్రీ తండ్రి స్టార్ హీరో. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తండ్రి బాటలోనే సినీప్రయాణం స్టార్ట్ చేసింది కూతురు. కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా పవల్ ఫుల్ విలన్‌గా మారి సత్తా చాటుతుంది. ప్రస్తుతం కోట్లాకు యజమానిగా మారిన ఆమె.. ఒకప్పుడు రూ.2500 కోసం రోడ్డుపై డ్యాన్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తమిళ్ స్టార్ బ్యూటీ వరలక్ష్మి శరత్ కుమార్. స్టార్ హీరో శరత్ కుమార్ కూతురే ఆమె. తండ్రి సపోర్ట్ లేకుండానే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నయనతార భర్త విఘ్నేశ్ దర్శకత్వం వహించిన పోడా పోడి సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది వరలక్ష్మి శరత్ కుమార్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అయితే నటిగా ప్రశంసలు అందుకున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం రాలేదు. దీంతో కొన్నాళ్లు సైలెంట్ అయిన ఆమె.. తర్వాత విలన్ పాత్రతో రీఎంట్రీ ఇచ్చింది. ముఖ్యంగా తెలుగులో విలన్ పాత్రలతోనే ఫేమస్ అయ్యింది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. డేరింగ్ నటిగా పేరు సంపాదించుకుంది. ఇటీవలే తన స్నేహితుడు నికోలాయ్ సచ్ దేవ్ ను ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఓ డ్యాన్స్ షోలో తన భర్తతో కలిసి పాల్గొంది వరలక్ష్మి. ఆ షోలో ముగ్గురు పిల్లల తల్లి డ్యాన్స్ చేయడం చూసి ఆశ్చర్యపోయింది. ఈ క్రమంలోనే ఆమె మాట్లుడు తూ.. తాను ఇప్పటివరకు ఎవరికీ చెప్పని రహస్యాన్ని చెబుతానని తెలిపింది. గతంలో తాను రోడ్డుపైనే డ్యాన్స్ చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపింది. రూ.2500 కోసం ఫస్ట్ టైం ఓ షో కోసం రోడ్డు మీద డ్యాన్స్ చేశానని తెలిపింది. రోడ్స్ మీద డ్యాన్స్ చేయడం ఎవరూ తప్పుగా భావించవద్దని తెలిపింది.

నా మహాభారతంలో నేనే కృష్ణుడిని

మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్

మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు. అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను.

ఇట్స్ న్యూ బిగినింగ్.. సమంత ఆసక్తికర పోస్ట్

ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మిడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.



హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి

జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷-లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా ర్రాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్, ÷ఎఎ÷ృ, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ -టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెండ్ అయ్యాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com